# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 21, డిసెంబర్ 2024 16 పేజీలు


## వరి సీడ్ ఉత్పత్తిదారులకు బోనస్ చెల్లించాలి



ఎమ్మెల్యే కవ్వంపల్లి నేతృత్వంలో మంత్రిని కలిసిన సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు

2లో...

తిమ్మాపూర్, ప్రభాతవార్త : వరి సీడ్ విత్తనాల పెంపకందారులకు కూడా 500 రూపాయల బోనస్ చెల్లించాలని సీడ్స్ మెన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## సిలబస్ పూర్తి పై ఫోకస్

2వ పేజీలో...

ఇంటర్, టెన్త్ వార్షిక పరీక్షల షెడ్యులు విడుదల

కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

మెరుగైన ఫలితాల సాధనకు కృషి



పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వము పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల టైం టేబుల్‌ను విడుదల చేయడంతో సిలబస్ పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులు, లెక్చరర్లు కసరత్తు చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధనపై దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల కళాశాలల భవిష్యత్తు ఫలితాలపై ఆధారపడి ఉండడంతో లెక్చరర్లు తమ వంతు కృషి చేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు సిలబస్ పూర్తి చేసేందుకు శ్రమిస్తున్నారు. జనవరిలో విద్యార్థులకు టెస్టులు నిర్వహించి పరిజ్ఞానాన్ని పరిశీలించనున్నారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి



2లో..

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

జిల్లాలో ఎన్ని రిజిస్ట్రేషన్ లేని ట్రాక్టర్లు ఉన్నాయో తెలుపాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజిల్లా టాస్క్ పోర్ రెవెన్యూ పోలీస్ మైనింగ్ ఫారెస్ట్ రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్‌శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ రెవెన్యూ పోలీస్ మైనింగ్ ఫారెస్ట్ మరియు రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న మండలాల వారిగా వివరాలను తెలుసుకున్నారు.

## ప్రైవేట్ ఫైనాన్స్‌ల వేధింపులతో మరో నేతన్న ఆత్మహత్య

కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొస్తోంది

లైసెన్స్ లేకుండానే అక్రమ వడ్డీలు, వసూలు

2 లో..



సిరిసిల్ల ప్రభాతవార్త : సిరిసిల్ల పట్టణంలో గురువారం రోజున దూస గణేష్ అనే నేత కార్మికుడు (49) వ్యక్తిగత కారణాలు,ఆర్థిక ఇబ్బందులతో గాంధీనగర్ ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.సిరిసిల్లలో మరమగ్గాల కార్మికుడిగా ఒక ఆసామి వద్ద పనిచేస్తుండేవాడు. తన వ్యక్తిగత అవసరాల కోసం సుమారు రూ.ఐదు లక్షల వరకు అప్పు చేసినట్లు సూసైడ్ ఉత్తరంలో రాసి పెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పులు ఇచ్చినవారు డబ్బుల కోసం తీవ్రంగా వేధించడంతో అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై గురువారం రోజున ఉదయం 7 గంటల 15 నిమిషాలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.సిరిసిల్లలో అక్రమ ఫైనాన్స్ వ్యాపారం సిరిసిల్ల పట్టణంలో అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఎన్నిసార్లు దాడులు చేసిన ఈ వడ్డీ వ్యాపారం ఆగడం లేదు.

## పట్టణ అభివృద్ధి పనులను మార్చి నాటికి పూర్తి చేయాలి

2 లో..




మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలపని తీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలోమార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరుపై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలలో రోడ్లపై చెత్త లేకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# పట్టణ అభివృద్ధి పనులను మార్చి నాటికి పూర్తి చేయాలి







మొదటి పేజీ తరువాయి..

పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా చూడాలని అన్నారు. మంథని, సుల్తానాబాద్ పట్టణాల్లో టీయుఎఫ్ఐడిసి కింద మంజూరైన రోడ్లు, డ్రెయిన్, ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని, రోడ్ల విస్తరణ మొదలగు అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ పోల్స్‌ను విద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తొలగించాలనికలెక్టర్ అధికారులకు సూచించారు. సుల్తానాబాద్‌లోని డివైడర్‌లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని, సుల్తానాబాద్ పట్టణానికి డంప్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని తహశీల్దార్‌తో ఎంపిక చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రైవేట్ ఫైనాన్స్‌ల వేధింపులతో మరో నేతన్న ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి..





అప్పులు ఇచ్చినవారు డబ్బుల కోసం తీవ్రంగా వేధించడంతో అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై గురువారం రోజున ఉదయం 7 గంటల 15 నిమిషాలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు.సిరిసిల్లలో అక్రమ ఫైనాన్స్ వ్యాపారంసిరిసిల్ల పట్టణంలో అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఎన్నిసార్లు దాడులు చేసిన ఈ వడ్డీ వ్యాపారం ఆగడం లేదు. ఎలాంటి ప్రభుత్వం నుంచి లైసెన్సులు లేకుండానే అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులు ఎగబెట్టుతూ మోసం చేస్తున్నారు.ఎదుటివారి అవకాశాన్ని ఆసరా చేసుకొని తక్కువ సమయంలోనే కోట్ల రూపాయలు పోగేస్తున్నారు. ఇటీవల కాలంలో పోలీసుల దాడులతో బెంబేలెత్తిన వడ్డీ వ్యాపారస్తులు మరో మార్గం ఎంచుకున్నారు.అప్పులు కావాల్సిన వారి భూములను రిజిస్ట్రేషన్ చేయించుకొని అప్పులు ఇస్తున్నారు.కొందరు చిట్ ఫండ్ రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వానికి ఒక్క చిట్టి డబ్బులు డిపాజిట్ చేసి పదుల సంఖ్యలో చిట్టీలు నడుపుతున్నారు. ఇందులో చిట్టిలో వేసిన వారికి సెక్యూరిటీ కింద వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నాకే చిట్టి డబ్బులు ఇస్తున్నారు.ఈ విధంగా భూములు లాక్కుంటున్నారు.మరికొందరు వ్యాపారస్తులు అప్పులు ఇచ్చి వారం వారం అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. అప్పులు ఇచ్చి అధిక వడ్డీలు వసూలు చేస్తూ వ్యక్తిగతంగా హింసిస్తూ ఆత్మహత్యలకు పురిగొల్పే అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసులు మరోసారి కొరడ ఝులిపిస్తేనే ఇలాంటి మరికొందరిని ఆత్మహత్యలు నుండి కాపాడవచ్చు.కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొస్తుంది...!అడ్డగోలుగా అప్పులు ఇస్తే 10 ఏళ్ల జైలు,యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చిన శిక్ష పెనాల్టీ తప్పవు,బంధువులకు మినహాయింపు:కొత్త బిల్లు ఎలాంటి లైసెన్స్ లేకుండా అడ్డగోలుగా అప్పులు ఇచ్చే వారికి సంస్థలను శిక్షించేందుకు ప్రభుత్వం కొత్త బిల్లును ప్రపోజ్ చేసింది.పెనాల్టీ లతోపాటు 10 సంవత్సరముల వరకు జైలు శిక్ష విధించాలని నిర్ణయించింది ఆర్బీఐ లేదా ప్రభుత్వ రెగ్యులేటరీ సంస్థల ద్వారా అనుమతులు లేకుండా అప్పులు ఇస్తున్న సంస్థలను వ్యక్తిగతంగా కంట్రోల్ చేసేందుకు వినియోగదారులను కాపాడేందుకు ఆర్బీఐ వర్కింగ్ గ్రూప్ 2021లో డిజిటల్ లీడింగ్ పై ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.లైసెన్సులు లేకుండా అప్పులు ఇవ్వడాన్ని అరికట్టేందుకు చట్టం తీసుకురావాలని ప్రపోజల్ చేసింది.బంధువులకు అప్పులు ఇవ్వడాన్ని ప్రభుత్వం మినహాయించారు.చట్టాన్ని ఉల్లంఘించి ఆన్లైన్ లేదా ఇతర మార్గాల్లో అప్పులు ఇస్తున్న వారికి కనీసం రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుంది.ఈ నంబర్ ఏడు సంవత్సరాల వరకు పెరుగవచ్చు.దీంతోపాటు రూ. రెండు లక్షల నుంచి రూ.కోటి రూపాయల వరకు ఫైన్ కూడా పడవచ్చు.బారోవర్లను వేధించిన చట్ట విరుద్ధంగా లోన్లను రికవరీ చేసిన కనీసం మూడు సంవత్సరాలు, గరిష్టంగా 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుంది.బ్యానింగ్ ఆఫ్ అన్ రెగ్యులేటెడ్ లెండింగ్స్ బిల్లుపై వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 13 వరకు ప్రజలు దీనిపైన అభిప్రాయం ఇవ్వచ్చు.

# ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న మండలాల వారిగా వివరాలను తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ లేని ట్రాక్టర్లు ఎన్ని ఉన్నాయి . అక్రమ ఇసుక రవాణా ఏ సమయంలో ఎక్కువ జరుగుతుంది వంటి వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇసుక టాక్స్ ప్రకారం ఇంప్రూమెంట్ చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్ధరాత్రి వేళలో అక్రమ ఇసుక జరుగుతున్న మండలాలలో పాయింట్స్ గుర్తించి చెక్ పోస్ట్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమన్వయంతో అక్రమ ఇసుకను జరుగుతున్న మండలాలు మైనింగ్ కాకుండా పట్టుకుని వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ట్రాన్స్‌పోర్టర్ గాని ఎమ్మార్వోలు ఆర్డీవోలు, అక్రమ ఇసుక జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాలసీ ప్రకారం జిల్లాలో ఇసుక లీగల్ మాత్రమే ట్రాన్స్‌పోర్ట్ కావాలని ఇల్లీగల్ ఇసుకను పూర్తి స్థాయిలో రవాణాన్ని తగ్గించాలని అధికారులకు ఆదేశించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక టాక్స్ ప్రకారం ఇంప్రూమెంట్ చేయాలని ఎక్కడెక్కడ అయితే అవసరం ఉంటుందో అక్కడ పోలీస్ శాఖ సమన్వయంతో చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని. అలాగే చలానా కట్టిన వారికి ఇసుక అనుమతి ఇవ్వాలని తెలిపారు. ట్రాక్టర్ల పత్రాలు లేని లైసెన్స్ గాని లేని వాహనాలను వాళ్ళు ఏ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించిన పత్రాలు లేకుంటే వాహనాలను బయట తిరుగుతే చెక్ చేసి సీజ్ చేయాలని పోలీస్ శాఖకు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ డిమాండ్ సప్లై పరంగా అక్రమ ఇసుక మైనింగ్ జరుగుతున్న మండలాలు పకడ్బందీగా నిగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇక్కడైతే అక్రమ ఇసుక మైనింగ్ జరుగుతుందో అక్కడ చెక్పోస్ట్ లు ఏర్పాటు చేసి 24/ 7 పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్పీ మరియుఅదనపు, కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా మైనింగ్ అధికారి ఏ డి జై సింగ్ ఆర్డీవోలు, మధు సుధను,జీవాకర్ రెడ్డి , శ్రీనివాస్, డీఎస్పీలు ఫారెస్ట్ మరియు రవాణా శాఖ సంబంధిత జిల్లా పాల్గొన్నారు.



## వరి సీడ్ ఉత్పత్తిదారులకు బోనస్ చెల్లించాలి

మొదటి పేజీ తరువాయి..



మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో సీడ్స్ మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీన్ రామకృష్ణ, సంఘ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సన్నరకం వరి పండిస్తున్న రైతులకు ఇస్తున్న మాదిరిగానే వరి సీడ్ పెంపకందారులకు కూడా 500 రూపాయల బోనస్ ప్రకటించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వాల ప్రోత్సాహకాల వల్ల విత్తన కేంద్రంగా తెలంగాణ ఎదిగిందని, మొక్కజొన్న, పత్తి, వరి, జొన్నలు వంటి పంటలతో 60 నుండి 70 శాతం వరకు విత్తనాలు సరఫరా చేయడం ద్వారా తెలంగాణ ఇప్పుడు దేశవ్యాప్తంగా రైతుల అవసరాలను తీరుస్తున్నదని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో వరి విత్తనోత్పత్తి విస్తీర్ణం రెండు లక్షల హెక్టార్లకు పైగా ఉందని, ఖరీఫ్, రబీలో 110 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి జరిగిందని వారు పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలలో విత్తనోత్పత్తి ఖర్చు తక్కువగా ఉందని, విత్తన కంపెనీలు తమ విత్తనోత్పత్తి కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తరిస్తున్నాయని, ఆ రాష్ట్రాల్లో విత్తనోత్పత్తిని ప్రోత్సహించడమే ఇందుకు కారణమని వారు పేర్కొన్నారు. వరి సీడ్ విత్తనాల పెంపకందారులకు ప్రభుత్వపరంగా చేయూతనందించాలని, సన్న రకం వరి పండిస్తున్న రైతుల మాదిరిగానే వరి సీడ్ ఉత్పత్తిదారులకు కూడా బోనస్ చెల్లించాలని వారు కోరారు. మంత్రి సానుకూల స్పంద నవరి సీడ్ పెంపకందారులకు కూడా బోనస్ కింద 500 రూపాయలు ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూత్రప్రాయంగా హామీ ఇచ్చారు.ఈ మేరకు ఆయన సంబంధితశాఖ ఉన్నతాధికారులను పిలిపించి సన్నరకం వరి పండిస్తున్న రైతుల మాదిరిగానే వరి సీడ్ పెంపకందారులకు బోనస్ ఇచ్చే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించారు.మంత్రిని కలిసిన బృందంలో అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వై. లక్ష్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శి ఎస్. రమణారావు,కోశాధికారి తిరుపతిరావు, కార్యవర్గ కమిటీ సభ్యులు పి. శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సిలబస్ పూర్తి పై ఫోకస్

మొదటి పేజీ తరువాయి..

మార్చి ఐదు నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు, మార్చి 21 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఆయా కళాశాలలో ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. ఉదయం కళాశాల సమయానికి ముందు, కళాశాల సమయం వేసిన తర్వాత ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ సీట్లు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు సాధించే విధంగా విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ఇప్పటినుంచే దృష్టి సారించాడు. విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించటం పూర్తయింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకుగాను ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతులు ఉదయం, సాయంత్రం సబ్జెక్టుల వారీగా నిర్వహిస్తున్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తి గావించి జనవరిలో రివిజన్ చేసి ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించేందుకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మెరుగైన ఫలితాలు సాధించాలి. ఇప్పటికే ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అంతంతమాత్రంగానే ఉంది. పదవ తరగతి పరీక్ష మాత్రం ఒకటే రోజు భౌతిక శాస్త్రం, బయాలజీ పరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సంవత్సరం వరకు ఇంటర్నల్ మార్కులు కొనసాగించనున్నారు . ఒక్కొక్క సబ్జెక్టుకు 20 మార్కులు చొప్పున ఇంటర్నల్ మార్కులు ఇస్తారు. 80 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ పరీక్షలు సమీపిస్తుండడంతో సిలబస్ పూర్తి చేసే పనిలో ఉపాధ్యాయులు ఉన్నారు

# పోలీసుల నిరంతర కృషితో బీర్పూర్ దోపిడీ దొంగల పట్టివేత

- పట్టు వదలని పోలీసులు.
- చాకచక్యంగా చోరీ కేసును ఛేదించిన పోలీసులు

ప్రభాతవార్త, బీర్పూర్ :







జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో సంచలన్న సృష్టించిన దోపిడి కి సంబంధించిన కేసులో 6 గురు నిందితులను అరెస్ట్ చేసి 5లక్షల విలువగల 10 తులల బంగారం, 10,000/ నగదు,రెండు బొమ్మ తుపాకీలు,6 సెల్ ఫోన్ లు స్వాదినం చేసుకున్నట్టు మీడియా సమావేశం లో వివరాలు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ , బీర్పూర్ ఎస్సై కుమారస్వామి వెల్లడించినట్టు తెలియజేశారు. వివరాల్లోకి వెళ్ళితే... మున్నేసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య , బక్కెనపల్లి అరుణ్ , యశోద శ్రీనివాస్ , సైదు సహదేవ్, రత్నం మాణిక్యం మరియు ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా ఏర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రం తో గుప్తా నిదుల కోసం వెతుకుతూ ఉండేవారు ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడంతో పై వారందరూ కలిసి ఎవరన్నా బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకుని ఒకరోజు తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న ఒక సేటు కాసం ఈశ్వరయ్య ఇంట్లో తాను, అతని బార్య మాత్రమే ఉంటారు, వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే మనకు డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం వేసుకొని 13 తేదిన రాత్రి పై అందరూ కలిసి తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకొని. మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు ఒక నెంబర్ లేని వైట్ కలర్ ఆక్టివ 125 స్కూటీ, బ్లాక్ కలర్ పల్సర్ బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి 2.30 గం. లకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర దాక్కొని ఉన్నారు. ఉదయం 5.00 గం.లకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అదిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించి , ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య, అతని బార్యను కూడా కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి వారిని కట్టేశారు. వారి వొంటి మీద ఉన్న బంగారు ఆబరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని అక్కడి నుండి ఫారెస్ట్ మార్గం ద్వారా పారిపోయి తుమ్మెనలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ సహదేవ్, రత్నం మాణిక్యం లు ఉన్నారు. దర్యాప్తు లో బాగంగా జగిత్యాల జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం , జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యం లో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. పోలీసు విచారణలో కొందరు నిందుతులు ధర్మపురి మండలం లోని తుమ్మెనల గుట్ట దగ్గర ఉన్నారని నమ్మకమైన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 11.00 గం.లకు సహదేవ్ హోటల్ దగ్గర ఆరుగురు నింధితులను అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు.

**పట్టుబడ్డ నిందితుల వివరాలు:**

మున్నేసుల శ్రీనివాస్,చిప్పబత్తుల తులసయ్య ,బక్కెనపల్లి అరుణ్,యశోధా శ్రీనివాస్, సైదు సహదేవ్, రత్నం మాణిక్యం ..పరారీ లో ఉన్న నిందితుడు ముకునూరి కిరణ్ కుమార్అతితక్కువ సమయంలోనే చాకచక్యంగా నేరం ను ఛేదించి నేరస్తులను పట్టుకునుటలో పాల్గొన్న సి ఐ వై. కృష్ణారెడ్డి, ఎస్.ఐ లు కుమారస్వామి, సదాకర్, శ్రీధర్ రెడ్డి, దత్తాద్రి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్తయ్య, సుమన్, రవి, రమేష్ నాయక్, లింగారెడ్డి, శివ, పరమేష్, జలంధర్ మరియు టెక్నికల్ టీమ్ లను అభినందించి జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ఐపిఎస్ గారు అభినందించి నగదు ప్రోత్సాహకం ను అధించినారు.

## 42 పడకల ఆసుపత్రిని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని, వీటి పనులను జనవరి 2025లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ తనిఖీలలో టీఎస్ఎంఐడిసి ఈఈ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## బెదిరింపుల ధోరణితో రామగుండంలో పాలన

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో బెదిరింపుల ధోరణిలో పాలన కొనసాగుతుందని ఓల్డ్ అశోక్ బాధితులు అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు పులిపాక రాజ్కుమార్, గాదె రామదాసు మాట్లాడారు. అభివృద్ధి పేరుతో షాపులను కూల్చివేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని ఎంతో మంది అధికారులను, నాయకులను వేడుకున్న ఎలాంటి ఫలితం లేదని, కోర్టు ఉత్తర్వులను సైతం పట్టించుకోవడం లేదని, అభివృద్ధి పేరుతో దౌర్జన్యంగా కూల్చివేతలు మొదలు పెట్టడం వల్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. 30 ఏళ్లకు పైగా జీవనం సాగిస్తున్న తమకు ఎటువంటి ప్రత్యామ్నాయం చూపించకుండా కూల్చివేతలు ప్రారంభించారని, కొంత మంది నాయకులు ఓల్డ్ అశోక్ స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని, కూల్చివేసిన అధికారులు, నాయకులపై చట్టపరమైన చర్యలకు న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. సమావేశంలో గాదె ఉపేందర్, రంగు కోటేశ్వర్, సత్యనారాయణ, షేక్ అయ్యాజ్ తదితరులున్నారు.

## మహిళల భద్రత మా బాధ్యత

**- గోదావరిఖని ఎసిపి మడత రమేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహిళల భద్రత మా బాధ్యతని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం టిటిఎస్లోని జడ్పిహెచ్ఎస్లో విద్యార్థులకు మహిళ భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటి డ్రగ్స్ పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ఎవరైనా వేధింపులకు గురిస్తే షీ టీంలను సంప్రదించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా వాటి బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్, షీ టీం ఇన్ఛార్జి ఎఎస్ఐ మల్లన్న, సభ్యులు సురేష్, స్నేహలత, సిడిపిఓ అలేఖ్య పటేల్, డిహెచ్ఇడబ్ల్యు సంధ్య, ఎల్సి సఖీ, ఎన్జిఒ టీం సుమతి, హెడ్ మాస్టర్ జయరాం, సూపర్ వైజర్ సరస్వతి, ప్రకృతి ఎన్జిఒ ఇన్ఛార్జి కిరణ్, 200 మంది విద్యార్థులున్నారు.

## శ్మశాన వాటికను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ పరిధిలో హిందూ శ్మశాన వాటికను సింగరేణి దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ కోరారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, మున్సిపల్ అధికారులతో కలిసి హిందూ శ్మశాన వాటికను సందర్శించి, శ్మశాన వాటికలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లారు. వివిధ కారణాలతో దురదృష్ట వశాత్తు మృతి చెందిన వారికి అంత్యక్రియలు చేసేందుకు శ్మశాన వాటికలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, సింగరేణి యాజమాన్యం హిందూ శ్మశాన వాటికను దత్తత తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీ ఓనర్ రిమాండ్

వేములవాడ, ప్రభాతవార్త.

టిప్పర్ లారీ నెంబర్ మార్చి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ ఓనర్ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు వేములవాడ పట్టణ సిఐ బి.వీర ప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో టిప్పర్ లారీ నెంబర్ మార్చి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నీలోజుపల్లికి చెందిన అనుము భాస్కర్ను శుక్రవారం పట్టుకొని అరెస్ట్ చేసి, రిమాండ్కు పంపినట్లు తెలిపారు. గతంలో కూడా ఇతనిపై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసు రవాణా కేసులున్నాయని తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ వ్యక్తిచే కమ్యూనిటీ సర్వీసింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ వ్యక్తిచే రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ జి.హరిశేఖర్ కమ్యూనిటీ సర్వీసింగ్ శుక్రవారం కమ్యూనిటీ సర్వీసింగ్ చేయించారు. డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికిన 8 మందిని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరచగా, 18వేల రూపాయల జరిమానా విధించారు. రెండవ సారి పట్టుబడిన గోసిపాతల ప్రభుదాస్కు ట్రాఫిక్ కమ్యూనిటీ సర్వీసింగ్ ఒక రోజు శిక్ష విధించారు. ఈమేరకు శుక్రవారం మున్సిపల్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ జి.హరిశేఖర్ గోసిపాతల ప్రభుదాస్చే ట్రాఫిక్ కమ్యూనిటీ సర్వీసింగ్ చేయించారు.

## ఇద్దరు మహిళ దొంగలు అరెస్ట్

కమలాపూర్, ప్రభాత వార్త:

ఈనెల 19 న కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన పోతరాజు కుమారస్వామి ఇంట్లో 20వేల రూపాయల విలువగల ఇత్తడి వస్తువులు, ఫ్యాన్లు, ఇతర గృహ సామాగ్రిలను దొంగిలించిన కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం చెందిన దుగ్యాల శాంత, ఉంద్రాతి జ్యోతి అను ఇద్దరు మహిళలను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు.

## తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలోని హరిహర ఫంక్షన్ హాల్ వద్ద రెండు సంవత్సరాల బాలిక హన్సిక తప్పిపోయింది. అయితే కొడిమ్యాల నుండి రమేష్, రమ్య దంపతులు బంధువుల పెళ్లి కోసం వేములవాడ కి వచ్చారు. రాత్రి బంధువుల ఇంటి వద్దనే ఉండగా తెల్లవారుజామున బాలిక తప్పిపోయింది. అయితే ఆడుకుంటూ రోడ్డు దాటి ముందుకు చాలా దూరం వెళ్ళింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరకపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకి సమాచారం అందజేశారు. అయితే దర్యాప్తు లో భాగంగా ప్రభు అనే యువకుడికి పాప దొరకడంతో పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. కాగా శుక్రవారం తల్లిదండ్రులకి బాలిక ను క్షేమంగా పోలీసులు అప్పగించారు.

## ఉరి వేసుకోని వ్యక్తి ఆత్మహత్య

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సుంకరి రమేష్ (45) అనే వ్యక్తి శుక్రవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. వారి కథనం ప్రకారం... రమేష్ అనారోగ్యంతో బాధపడేవాడని కుటుంబ కలహాల మూలంగా మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక టిప్పర్ నంబర్ మార్చి దొంగతనంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నీలోజుపల్లి గ్రామానికి చెందిన లారీ ఓనర్ అనుముల భాస్కర్ ను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. వీర ప్రసాద్ తెలిపారు. గతంలో కూడా ఇతనిపై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా కేసులు ఉన్నాయని తెలిపింది.

## జాతీయ ఇంధన వనరుల పొదుపు అవగాహన కార్యక్రమం

భీమారం, ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, కాలుష్యం నివారణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ , కిరోసిన్ వంటి తరిగి పోయే ఇంధన వనరులను ఆదా చేయాలని , బొగ్గు ఆధారిత విద్యుత్ ను ఆదాచేయాలని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వాడుకోవాలని , సౌరశక్తి ఉపయోగాలు తెలియ చేస్తు ప్రతి ఇంటి పై సోలార్ వాడుకోవడం, పెట్రోల్, డీజిల్ వాహానాల వాడకం తగ్గిస్తు చిన్న చిన్న పనులకు సైకిల్ వాడకం చేయలని ఆరోగ్యం కాపాడుకోవాలని. టీజీఆర్ ఈడిసికో ,కరీంనగర్ వారి సమక్షంలో మండలంలోని జడ్పీహెచ్ఎస్ వెంకటరావుపేట్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. స్కూల్ ఆవరణలో రంగోళి కార్యక్రమం, క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఆవశ్యకతను తెలియజేశారు. ఇంధన వనరుల పొదుపు అంశం లో రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థి కానుగంటి అభిషేక్ ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. గ్రామంలో ప్రజలు విద్యుత్ ఆదా చేయడం కొరకు లినిడీ బల్బులు వాడేలా విద్యార్థులు ఇంటింటా సర్వే ప్రాజెక్టు నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో గిబిశినిదీవి సిబ్బంది , ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## రమేష్ మృతదేహానికి ఘన నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన వైద్యుడు రమేష్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పైడిమడుగు గ్రామంలోని మృతుడి స్వగృహంలో మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెనుమాండ్ల సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు

## అయ్యప్ప జాతర కరపత్రం ఆవిష్కరణ

-ఈనెల 27న మహా అన్నదానం

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రతి యేటా అయ్యప్ప ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 27వ తేదీ శుక్రవారం రోజున అయ్యప్ప జాతర కరపత్రం ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ ఆవిష్కరించారు. ఇట్టి జాతరలో ఉదయం అయ్యప్ప మూల విరాట్టుకు మహా అభిషేకాలు, గణపతి హోమం అనంతరం దివ్య పదునెట్టాంబడి పూజ, రథోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ, జాతర సందర్భంగా నిర్వహించే మహా అన్న ప్రసాదంలో భక్తులు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్న ప్రసాద వితరణలో సేవా సంస్థల సభ్యులు, యువజన సంఘ సభ్యులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రచార, సహాయ కార్యదర్శులు చలిగంటి వినోద్ కుమార్, కాసు క్రాంతి, ఉపాధ్యక్షులు నిమిషకవి నాగరాజు, గౌరవ సలహాదారులు , గడ్డం మధు, మరి పెల్లి రవి గౌడ్, గాజెంగి లక్ష్మీపతి, అల్వాల శ్రీనివాస్, నేతి శ్రీకాంత్, వాన్నార్ రాజు, కల్లూరి సాయి, దీక్షా స్వాములు పాల్గొన్నారు.

## బాల మేధ పోటీలో విద్యార్థులకు బహుమతులు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని ఊసిరికొండ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ సిరికొండ వేదికగా బాల మేధా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిగా ఎంపీపీఎస్ బొమ్మెన విద్యార్థులు, ద్వితీయ బహుమతిగా ఎంపీపీఎస్ బిసి బొమ్మెన విద్యార్థులు, తృతీయ బహుమతిగా ఎంపీపీఎస్ సిరికొండ విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు కాంప్లెక్స్ హెడ్మాస్టర్, మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వసంత, సాయి రెడ్డి, యాదగిరి, దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## చందుర్తి మోత్కరావుపేట రోడ్డుకు స్టేజ్ వన్ అనుమతులు

మేడిపల్లి /భీమారం ప్రభాతావార్త:

చందుర్తి, ఉమ్మడి మేడిపల్లి మండలాల ప్రజల చిరకాల కోరిక చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి.. రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు జారీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ క్లైమేట్ వారు అనుమతులు జారీ చేయడం జరిగింది.. చందుర్తి మోత్కరావుపేట గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం పూర్తయితే మేడిపల్లి మండల నుండి వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు దూర భారం తగ్గడంతో పాటు, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లే వారికి సమయం దూర భారం తగ్గనుంది.. కాగా ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ అనేక ఆందోళనలు నిర్వహించడం తెలిసిన విషయమే.. నేడు నేడు ప్రభుత్వ విప్ హోదాలో అడవి శాఖ అనుమతులు మంజూరి కోసం మంత్రులను, అధికారులను కోరారు.. నేడు రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు రావడం పట్ల ప్రభుత్వ విప్ ఇందుకు సహకరించిన కేంద్ర మంత్రివర్యులకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అడవి శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. రోడ్డు నిర్మాణానికి మొదటి దశ అనుమతులు రావడం పట్ల చందుర్తి, మేడిపల్లి మండల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు..

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ సమీపంలో గల రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘంలో హైదరాబాదులోని మెడివిజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నం అనిల్, సీనియర్ పాత్రికేయుడు బలిజ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళిలు ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల కు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 75 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి హైదరాబాదుకు తమ సొంత ఖర్చులతో తీసుకెళ్లనున్నట్లు మెడి విజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య పరీక్షలను డాక్టర్ శర్మ డాక్టర్ బీప్ సింగ్ డాక్టర్ శ్రీనివాసులు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రుద్ర సుధాకర్, ఉయ్యాల నరసయ్య, ప్రకాష్, భూమయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## దళిత హక్కుల పోరాట సమితి కోరుట్ల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా " బాబాసాహెబ్ అంబేద్కర్ గారిపై చేసిన అనుచిత వాక్యాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెనక్కి తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి తరపున డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డా "బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారు బేషరత్తుగా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ లు మాట్లాడుతూ అమిత్ షా రాజ్యసభలో మాట్లాడిన మాటలు ఆ ప్రజాస్వా మికమని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందని క్యాబినెట్ హోదా నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రపంచం మొత్తం డా"బాబాసాహెబ్ గారిని గౌరవిస్తుంటే.. మన దేశంలో జన్మించిన అతనికి ఇదేనా మనం ఇచ్చే గౌరవం. అందరికీ సమన్యాయం జరిగేందుకు అహర్నిశలు శ్రమించి పోరాడి నిద్ర ఆగారాలు, మాని రేయింభవళ్ళు 2సం "11 నెలల 18 రోజులు కష్టపడి ప్రపంచంలోనే అతి పెద్ద లి ఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి ఒక బహుమతిగా అందించారు.. భగవంతుని స్మరిస్తే కోటి జన్మల వరకు స్వర్గ ప్రాప్తి వస్తుందనడం అంబేద్కర్ ను అవమానించడమే అన్నారు. బిజెపి నాయకులు దేశంలో ఏదో ఒకచోట అంబేద్కర్ పై విషం కక్కడం చాలా దురదృష్టకరమన్నారు. ఏ ప్రాతిపాదికన అత్యున్నత పదవులు అనుభవి స్తున్నారో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చెన్న విశ్వనాథం, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు, మోనుగూరి హనుమంత్, జిల్లా ఉపాధ్యక్షులు, రాచర్ల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి రామిండ్ల రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి యేన్నం రాధ, సామాజిక ఉద్యమ కవి రాస భూమయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్రీ. రాజేష్, మోనుగూరి గంగా నరసయ్య, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆటో యజమానుల ముందస్తు అరెస్టు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోనీ ఆరుగురు ఆటో యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో అసెంబ్లీ కి బయలుదేరడానికి సిద్ధం అవుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు అరెస్ట్ చేసి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి స్వంత పూచీకత్తు పై విడుదల చేశారు.

– రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత... కేసు నమోదు...

వీణవంక మండలంలోని చల్లూరు మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ఊటూరి కిరణ్ అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో అదే విధంగా కొర్కల్ గ్రామానికి చెందిన ఈర్ల శ్రీనివాస్ తన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు శ్రీరాముల పేట రోడ్డు వద్ద పట్టుకొని పై ఇద్దరి కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# వాల్మీకి ఆవాస భవన నిర్మాణానికి ఎస్కేఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ చేయూత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాల్మీకి ఆవాసం నూతన భవన నిర్మాణానికి చేయూతనందించారు. జగిత్యాల పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత వసతి కల్పిస్తూ క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ.51000 తమ వంతు సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుల ఆరోగ్యం, సంక్షేమం కోసం కృషి చేయడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎంతోమంది చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తూ విద్యాదానం చేస్తున్న వాల్మీకి ఆవాసానికి తమ వంతు సహాయంగా రూ.51 000 లు అందిచామని భవిష్యత్తులో కూడా ఆవాసానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు, భాగ్యరాజ్ ఫంక్షన్ ప్యాలెస్ అధినేత ములాసపు రాజన్న వ్యక్తిగతంగా ఆవాస భవన నిర్మాణానికి రూ.51000 అందించారు. ఆవాస భవన నిర్మాణానికి చేయూత నందించిన ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఆవాస నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్



అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర నర్సయ్య, పరంధామ్, కౌన్సిలర్ కూసరి అనిల్, ఆవాస కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం, మదన్ మోహన్ రావు, సభ్యులు డాక్టర్ భీమనాత్ని శంకర్, సిరిపురం శ్రీనివాస్, అశోక్ రావు, సంపూర్ణా చారి, గుండా సురేష్, వెంకటేశ్వరరావు, చిత్తారి మధుకర్, మల్లేశం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కుటుంబ బాధ్యతలకు భయపడి ఇంటికి రాకుండా పదేళ్లుగా సౌదీలో

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కుటుంబ బాధ్యతలకు భయపడి, ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేననే మానసిక ఒత్తిడి ఫోబియాతో స్వదేశానికి రాకుండా.. గత పదేళ్లుగా సౌదీ అరేబియాలోని తలదాచు కుంటున్న ఒక గల్ఫ్ కార్మికుడి విషయం వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట కు చెందిన గూడూరి భూమేశ్వర్ పదేళ్ల క్రితం ఏప్రిల్ 2014 లో సౌదీ అరేబియాకు వెళ్ళాడు. ఇండియాకు రావడానికి విముఖత చూపుతు న్నభూమేశ్వర్ ను స్వదేశానికి వాపస్ తెప్పించాలని అతని భార్య గూడూరి లత శుక్రవారం హైదరాబాద్ లో ఖ్రివాసీ ప్రజావాణిఖి లో వినతి పత్రం సమర్పించారు. ఆమె వెంట ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ అడ్వయిజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, గ్రామ ప్రముఖుడు తిప్పర్తి పుల్లయ్య చారి ఉన్నారు. భూమేశ్వర్ చాలా ఏండ్లుగా సౌదీ నుంచి ఫోన్ చేయకపోవడం వలన... అసలు బతికి ఉన్నాడో లేదో తెలియని పరిస్థితిలో తానూ, తన ముగ్గురు కూతుళ్లు తీవ్రమైన మానసిక క్షోభ అనుభవిం చామని భార్య గూడూరి లత ఆవేదన వ్యక్తం చేశారు. సౌదీలో ఉన్న తమ గ్రామస్తులు, తెలిసిన వారు ఇటీవల అతన్ని ముహాయిల్ అభా ప్రాంతంలో వెతికి జాడ తెలుసుకున్నారని, ఇండియాకు రావడానికి విముఖత చూపుతున్నాడని ఆమె వాపోయారు. తన ముగ్గురు కూతుళ్లు మోనిక (ఎంసీఏ మొదటి సంవత్సరం), మానస (బీటెక్ మూడో సంవత్సరం), సహస్ర (ఏడవ తరగతి) చదువుతున్నారని,



ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని తన భ ర్త గూడూరి భూమేశ్వర్ ను సౌదీ నుంచి ఇండియాకు వాపస్ తెప్పిం చాలని, తమ పిల్లల చదువుకు సహాయం చేయాలని లత విజ్ఞప్తి చేశారు.

## టీఎన్జీవోల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈనాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు పాల్గొని టిఎన్జీవో జగిత్యాల జిల్లా సంఘం యొక్క సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదని పెండింగ్ డీఏలు, నూతన పిఆర్సి, సిపిఎస్ రద్దు వంటి అంశాలపై ప్రభుత్వం తో చర్చించి పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా కోశాధికారి సాహెద్బాబు, ఉపాధ్యక్షులు రవీందర్, టిఎన్జీవిఏ సంఘం నాయకులు పూర్ణచందర్, గణేష్, ఆనంద్, రాజకుమార్, మధుమోహన్, రాజేష్, ఇక్బాల్,, ఆజాం ఖాన్, గంగాధర్, ఖాలీక్, ఖాజా ఫక్రోద్దీన్, మోహన్, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు, రవి ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా అనర్హుడు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



పార్లమెంట్ ఆవరణలో తోటి ఎంపీ లను గాయపరిచిన రా హుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా అనర్హుడనీ, అతన్ని వెంటనే పార్లమెంట్ సభ్యత్వం నుండి భర్తరఫ్ చేయాలని కోరుతూ జగిత్యాల తైసిల్ చౌరస్తాలో శుక్రవారం భారత సురక్షా సమితి నాయకులు నల్ల బ్యాడ్జీ లతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఎంపీలు ప్రతాప్ సింగ్ సారంగి, ముఖేశ్ రాజ్‌పుత్ లను ఉద్దేశపూర్వకంగా గాయపరిచిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ఆవరణలోనే హింసాత్మక రాజకీయాలకు పాల్పడడం చూస్తే కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడిందన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా అనర్హుడని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిదిళీ రాజు, పుప్పాల సత్యనారాయన, ఆక్కినపెల్లి కాశీ నాదం , నరెందుల శ్రీనివాస్, గదసు భుమన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ బాలన్న, బొగ దేవాన్న, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంఘటితమే ప్రధాన లక్ష్యం

**-అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో శుక్రవారం రోజున సంఘంపల్లి హబ్సిపూర్ గ్రామాలలో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశాలలో యాదవుల సమస్యలు యాదవుల ఐక్యత జిల్లా వ్యాప్తంగా యాదవ సంఘ బలోపేతం సభ్యత్వ నమోదు తదితర విషయాలు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు అనంతరం సంఘంపల్లి లో సంఘ సభ్యులు మొత్తం 33 మంది యాదవులు హబ్సిపూర్ లో సంఘ సభ్యులు మొత్తం 12 మంది యాదవులు సభ్యత్వం తీసుకోగా మొత్తం 45 మంది యాదవులకు సభ్యత్వ రసీదులను జిల్లా కమిటీ అధ్యక్షులు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా కమిటీ సభ్యులు మండల ఇంచార్జి లతో కలిసి అందించడం జరిగింది అనంతరం కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా యాదవులందరిని సంఘటితం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా ముఖ్య సలహాదారుడు కొలుముల రమణ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిర్రం ప్రకాష్ యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల మండల ఇంచార్జి భైర మహేష్ యాదవ్ కడ మహేష్ యాదవ్ బొడ్డు మహేష్ యాదవ్ సంఘ పెద్ద మనుషులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## రైతుల సమస్య పైన స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ప్రభాతవార్త బీర్పూర్:**



జగిత్యాల జిల్లా రేకుల పెల్లి లో గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫర్ కాలిపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నా విషయన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణ స్పందించే అధికారులతో మాట్లాడి శుక్రవారం రోజు నూతన ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేపించినట్లు స్థానిక నాయకులు తెలియజేశారు. కష్ట కాలంలో పంటలకు సాగునీరు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఏం చేయాలో పాలు పోక దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్సీ కి తెలియపరచడంతో తక్షణం స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఫిక్స్ అయ్యే విధంగా కృషి చేసినటువంటి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి రైతులు గ్రామ ప్రజలు, రేకులపల్లి బీర్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# జగిత్యాల వార్త



## ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్**

**రాయికల్ ప్రభాతవార్త:**



మైనార్టీల కుట్టు మిషన్ల దరఖాస్తు రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం ఆన్లైన్ గడువు ఈనెల 31 వరకుతెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లు జిల్లాలోని మైనార్టీ మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆన్లైన్ గడువు ఈనెల 31 వరకు చివరి తేదీ అని మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్ కోరారు.

## కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం

**రాయికల్ ప్రభాతవార్త :**



రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ పవిత్రమైన కార్యక్రమంలో స్వా మి మరియు అమ్మవార్లను భక్తి, శ్రద్ధలతో అలంకరించి, పూజలు నిర్వహించారు. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, స్వామి వారి దివ్య దర్శనం పొందారు. కళ్యాణోత్సవం సమయంలో స్వామి, అమ్మవార్ల మంగళసూత్రధారణ, తీర్థ ప్రసాదాలు, ప్రత్యేక హారతులు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుక అత్యంత ఆధ్యాత్మికంగా సాగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ నారాయణ, ఉపాధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ మచ్చ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బాలె శేఖర్, తుమ్మల సదాశివరెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ కన్నాక మహేందర్, పురోహితులు శ్రీకాంత్, వేణుగోపాలస్వామి, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యములో నిరుపేద మహిళకు ఆర్థిక సహాయము

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమతి వారి ఆధ్వర్యములో ఆడపిల్లల పెండ్లి విషయములో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమములో కొంత ఆర్థిక సహాయమును అందించుడం జరిగింది. ఇట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా శుక్ర వారం రోజున. నిరుపేద కుటుంబానికి పేరాల గంగాధర్ రాధ ల జగిత్యాల పట్టణం శ్రీ రాంనగర్ కు చెందిన కుమార్తె నిఖిత వివాహము సందర్భముగా శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ద్వారా రూ 10,000/ ఆర్థిక సహాయం అందచేయడం. జరిగింది. గీతా సిల్క్ హౌజ్ అధినేత. (క్రీశ్శేకస్తూరి జగదీశ్వర్.) జ్ఞాపకార్థము. వారి కుమారుడు. కస్తూరి. శశిధర్. పెండ్లిపట్టు చీరను సహాయం అందచేయడం జరిగింది, శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవాసమితి వ్యవస్థాపకులు అకుబత్తిని (గౌరీ శ్రీనివాస్ ) తవుటు రాం చంద్రం, కార్యవర్గ సభ్యులు. కొక్కుల సుదర్శన్. సంగీత శ్రీనివాస్ కోమాకుల సుదర్శన్. వేముల శంకర్ (పొలాస). పద్మశాలి సేవా సంఘం డైరెక్టర్. జోగ మల్లేశం. మాచర్ల శంకర్. అలుసా దయాకర్, పేరాల రాం ,గుండేటి ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.



# అమిత్ షా వెంటనే పదవికి రాజీనామా చేయాలి

**జువ్వాడి కృష్ణారావు**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం తహసిల్దార్ ప్రసాద్ కు కృష్ణారావు వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే రీతిలో సాక్షాత్తు నిండు సభలో కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించడం పట్ల ప్రతిపక్ష ఇండియా కూటమి పార్లమెంటు సభ్యులు పార్లమెంట్లో తమ నిరసనను తెలుపుచుండగా కాంగ్రెస్ అగ్రనేత విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై అక్రమంగా కేసు నమోదు చేశారని ప్రతిపక్షాల గొంతు నొక్కి రాజ్యాంగ స్వరూపాన్ని సమూలంగా మార్చే ప్రయత్నంలో భాగమే ఈ అక్రమ కేసులని జువ్వాడి కృష్ణారావు అన్నారు. రాహుల్ గాంధీ ఇతరులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకొని కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కృష్ణారావు తోపాటు ఇబ్రహీంపట్నం మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగం గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోరిగం రాజు, ఉపాధ్యక్షుడు ఎల్లాల వెంకటరెడ్డి, లక్కిడి నర్సక్క, భూస రాజేశ్వర్, బండి రాజేష్, మాజీ ఎంపిటిసి జలేష్, ఇట్టిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్ తరగతులు

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల్లోని ఒత్తిడి,ఆందోళన తగ్గించి, జ్ఞాపక శక్తి పెంపొందించుటకు మరియు పరీక్షల పట్ల ఆందోళన తొలగించి ఉత్తమ ఫలితాల సాధనకై ఇంటర్ విద్యా సంచాలకుల ఆదేశాల మేరకు మూడు రోజుల ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని జగిత్యాల హార్టఫుల్నెస్ సంస్థ ధ్యాన శిక్షకులు మంచాల కిషన్ నిర్వహించారు. ధ్యాన శిక్షణలో భాగంగా మొదటిరోజు విద్యార్థులకు ధైర్యం ,ఆత్మవిశ్వాసం పెంపొందించుకొనుట,మానసిక ప్రశాంతతకు ధ్యానం, రెండవ రోజు నిర్మిలీకరణ,సమయపాలనా సద్వినియోగం, ధ్యానం చైతన్యత మూడవ రోజున నిర్ణయాత్మక శక్తి ధ్యానముతో సరియైన నిర్ణయాలు తీసుకునే విధానంలను వివరించారు. కళాశాల ప్రాంగణంలో సామూహికంగా విద్యార్థులందరిచే ధ్యానం చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యజీవితంలో ధ్యానం చేయుటకు కొంత సమయాన్ని కేటాయించాలని తద్వారా ఆందోళనలు తొలగించబడి మానసిక ప్రశాంతత పొందుతారని, పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు. కార్యక్రమం ముగింపు లో ధ్యాన శిక్షకులు మంచాల కిషన్ ను ప్రిన్సిపల్ శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపాఠశాలలోనే నాణ్యమైన విద్య

**-మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు**

**రాయికల్ ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని,పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులకు కొదవలేదని, ఉపాధ్యాయులందరికీ తగినంత స్వేచ్ఛనిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని మరియు విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించడం కొరకు ఉపాధ్యాయులుగా ఇన్నోవేటివ్ ఆలోచనలతో ముందుకు సాగాలని అన్నారు. చదువుతోపాటు పిల్లలకు ఆటలు, క్విజ్ సాంస్కృతిక కార్యక్రమాలు లాంటివి నిర్వహించాలని, తద్వారా విద్యార్థులను పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చునట్లు చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ గారు బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మచ్చ శంకర్,కదార్ల రాజేందర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, శ్రీధర్,నరేష్,జగన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ పై అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

**మెట్ పల్లి/ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :**




బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన ఈ ఫార్ములా రేస్ అక్రమ కేసు పట్ల ఖండిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను మానుకొని కేసును ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండల నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు.మెటుపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం వేర్వేరుగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు కక్ష సాధింపులు మాని ,మీరు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వృద్ధులకు పింఛన్ 2000 నుండి 4 వేలకు పెంచాలని, గురుకుల పాఠశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల దశరథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ కో ఆప్షన్ ఎల్లేటి చిన్నారెడ్డి ,మండల యూత్ అధ్యక్షులు నేమూరి నరేష్, నాయకులు అంగడి పురుషోత్తం, మొరపు తేజ, జాజల జగన్ రావు,ఆకుల ప్రవీన్,బండ రాజేందర్, సత్యనారాయణ, మెండే రమేష్, బొమ్మెన గణేష్, అసతి చిన్నరాజము, రహీం, గజ్జ రాజేష్, పడాల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఐ.సి. ఎ.వో.ఐ. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డులో గల భారతీయ జీవిత భీమా సంస్థ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం ఎల్.ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల శాఖ అధ్యక్షులు ఆమందు రాజు కుమార్ ఆధ్వర్యంలో సంఘం యొక్క జెండా ఎగుర వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్.ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, ఇప్పటి వరకు సాధించిన విజయాలు, చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భారతీయ జీవిత భీమా సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి పరిష్కారాలు సాధిస్తామని తెలిపారు. ఈ మధ్య కాలంలో సంస్థ ద్వారా జరిగిన మార్పులపై పాలసీ దారులకు, ఎజెంట్ల కు తగు న్యాయం జరగాలని ఇన్సూరెన్స్ రెగ్యులారిటీ డెవలాప్ మెంట్ ఆర్గ నైజేశన్ ఆప్ ఇండియా నిబంధనల ప్రకారం పోరాటం, ఉద్యమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మి కాంతం, కోశాధి కారి మహంకాళి ప్రభాకర్, చీఫ్ అడ్వైజర్ ఏనుగు గంగారెడ్డి, అడ్వయిజర్ చుక్క గంగారెడ్డి, ప్రతి నిధులు రౌతు నర్సయ్య, తాటిపెల్లి రాజిరెడ్డి, గొల్లపల్లి రాజేశం, చిలుక లక్ష్మి నారాయణ, ఏనుగు ఆనంద రెడ్డి, పుల్కం జలపతి, రాం. పూర్ శ్రీనివాస్, కాసారపు లక్ష్మి నారాయణ, జల్ద అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## గురుకుల పాఠశాలను సందర్శించిన నాయకులు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల ను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, మెటుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లు శుక్రవారం వేర్వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను విద్యార్థుల అస్వస్థత గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కాంగ్రేస్ పార్టీ జిల్లా సేవాదల్ అధ్యక్షుడు అందే మారుతి, కాంగ్రేస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుత్బుద్ధిన్ పాషా,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి, బొడ్ల రమేష్,మారు జనార్ధన్ రెడ్డి, ఇళ్లేందుల శ్రీనివాస్, బోగ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గూర్చి అమిత్ షా వ్యాఖ్యల పట్ల నిరసన

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై బిజెపి నేత అమిత్ షా చేసిన వ్యాఖ్యలను , బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు పట్టణంలోని అంబేద్కర్ పార్కులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, టిపిసిసి స్టేట్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఎండి. అవెజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, పుల్లూరి వెంకటేష్, పూదరి నర్సాగౌడ్, కాజా అజీముద్దీన్, ఉల్లెందుల రమేష్, బుర్ర మహేందర్, జాకీర్, ఎల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో జువ్వాడి ప్రత్యేక పూజలు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ తాండలో శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఎర్దండి గ్రామంలో జరిగిన గంగ గౌరీదేవిల కళ్యాణం శ్రీ కైలాసాధిపతి లోకేశ్వరుడు శంకర్లతో జరిగిన కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాం గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్కం నర్సక్క, లింగంపల్లి గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ రాజేష్, రాజ్ కుమార్, మాజీ ఎంపిటిసి జలేష్, బండి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

## సిఐటియు నాయకులు కోడం రమణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించి దేశ ప్రజల క్షమాపణ చెప్పాలని సిఐటియు నాయకులు కోడం రమణ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేయడాని పోలీసులు అడ్డుకున్నారు. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని నిరసన వ్యక్తం చేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని ఎగతాళి చేసి అహంకారపూరితంగా మాట్లాడటానికి అంబేద్కర్ వాదులు ప్రజాసామిక వాదులు ప్రజలు ఖండించాలని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పట్ల ఉన్న ప్రేమను పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా తెలియజేశారని అన్నారు. ఈ దుర్మార్గమైన ,దారుణమైన అహంకార చర్యను అందరూ ఖండించాలని అన్నారు. అమిత్ షా అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగా పార్లమెంటులో కూర్చున్నారని మంత్రి పదవి అనుభవిస్తున్నారని అది మర్చిపోయి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు . అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదే పదే అతని పేరు స్మరించుకుంటారు దానికి బదులు ఏదో ఒక హిందూ దేవుని స్మరించుకుంటే మీకు ఏడు జన్మల స్వర్గం దక్కుతుందని అనడం సిగ్గుచేటని అన్నారు. మాటిమాటికి వీళ్ళకి అంబేద్కర్ పేరు ఎత్తడం పెద్ద ఫ్యాషన్ అయిపోయింది అంటూ ఎగతాళిగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పడం బిజెపి మనువాద మతోన్మాద సిద్ధాంతానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై, ప్రభుత్వ రంగ సంస్థలపై దాడి చేసి రాజ్యాంగం మార్చేసి మనుస్మృతి అమలు చేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మరోసారి అంబేద్కర్ రాజ్యాంగం అవహేళన చేసే మాటలు మాట్లాడితే బీజేపీకి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, మాల మహానాడు నాయకులు రాగుల రాములు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సూరం పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మందా అనిల్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ చంద్ర, ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్ నాయకులు సాయి భరత్ శివ వేణు పాల్గొన్నారు

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో సూపరిండెంట్ కి వినతి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలానికి బస్సు సౌకర్యం కలిపించాలని వేములవాడ డిపో సూపరిండెంట్ కి బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి వినతి పత్రం అందజేశారు. వేములవాడ నుండి వయా స్థంభంపల్లి, బోయినిపల్లి, బూరుగుపల్లి, కోరేం, అనంతపల్లి నుండి నల్లగొండ గుట్ట మీదుగా జగిత్యాల నుండి ధర్మపురి వరకు, వేములవాడ నుండి రామన్నపేట, దేశాయిపల్లి, బోయినిపల్లి మీదుగా గంగాధర వరకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల శ్రీనివాస్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూడో క్రీడలో గ్రామాల విజయఢంకా

బోయినిపల్లి, ప్రభాత వార్త:



2024 సిఎం కప్ రాష్ట్ర స్థాయి జూడో పోటీల ఎంపికలు రాజన్న సిరిసిల్ల జిల్లా మినీ స్టేడియంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వెంకట్రావుపల్లి, కొదురుపాక, కొటపేట, నీలోజి పల్లి గ్రామాల క్రీడాకారులు తమ ప్రతిభను వెలుగులోనికి తెచ్చి మొత్తం 7 స్వర్ణ పతకాలు, 5 రజత పతకాలు, 5 కాంస్య పతకాలు గెలుచుకున్నారు. ఈ విజయానికి పూర్తి బాధ్యత రాజన్న సిరిసిల్ల జిల్లా జూడో కార్యదర్శి టి. సత్యనారాయణ కే చెందుతుంది. తన పూర్తి బాధ్యతతో, కృషితో, తన సొంత ఇంటిని జూడో అభివృద్ధి కోసం ఉపయోగించి, ఆటగాళ్లకు మెరుగైన శిక్షణ అందించారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులు ఇలాగే కీర్తి ప్రతిష్ఠలు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా పలువురు ఆకాంక్షించారు.

## అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు ఆటో కార్మిక మండల నాయకుల అరెస్టు

జూలపల్లి,ప్రభాతవార్త:



అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు ఆటో కార్మిక మండల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ రేవంత్ రెడ్డి చేస్తున్న ఉచిత బస్సు కార్యక్రమం ఏదైతే ఉందో దాని వలన ఆటో కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే సంవత్సరానికి 12,000 కాకుండా 24 వేల రూపాయలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులు మరో తెలంగాణ ఉద్యమాన్ని చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూలపల్లి ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మద్దెల నరేష్,ఎండి అయుబ్, వేల్పుల సందీప్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. పెద్దపల్లి కమాన్ వద్ద సిఐటియు, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్ మాట్లాడుతూ మనువాదం కాదు మానవతా వాదం ఉండాలని, సనాతన ధర్మం కాదు సమధర్మం ఉండాలని తన జీవితాంతం పోరాడిన భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమ నాయకుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై సాక్షాత్తు పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని, కేంద్ర హోం మంత్రిని బర్త్ రఫ్ చేయాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.జ్యోతి, సీపల్లి రవీందర్, నాయకులు సావనపెల్లి వెంకటస్వామి, కుక్క అన్వేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు నితీన్, రాజు తదితరులున్నారు.




## గుడి నిర్మాణానికి గ్రానైట్ అందజేసిన మిరాల భాస్కర్ యాదవ్

తంగళ్ళపల్లి,డిసెంబర్ 20,ప్రభాత వార్త:



తంగళ్ళపల్లి మండలం గోపాల రావ్ పల్లి గ్రామంలో మాతమ్మ గుడి నిర్మాణం కోసం గ్రానైట్,ద్వారమును జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా మాతమ్మ గుడి నిర్మాణంకు సహకారం అందించిన భాస్కర్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండు ప్రేమ్ కుమార్,గౌడ సంఘం అధ్యక్షులు రంగు దేవేందర్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మునిగే దేవయ్య,మాజీ ఎంపిటిసి దుర్గ ప్రసాద్,మునిగే పోషయ్య,చిట్యాల మల్లయ్య,మునిగి ఎల్లయ్య,ఎడ్ల జలపతి,మారుపక లచ్చయ్య,తుడుం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరిలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన

తంగళ్ళపల్లి,డిసెంబర్ 20,ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన తంగళ్ళపల్లి మండలం రాళ్లపేటలో రైతులకు వరిలో విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. జె. రాజేందర్ రైతులకు విత్తన శుద్ధి ప్రాముఖ్యత వివరించారు.స్వయంగా విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో నేర్పించారు.అనంతరం రైతులకు కూనారం సన్నాలు అనే వరి రకం విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు,దత్తత గ్రామ కమిటీ సభ్యులు డా. సతీష్,డా. సంపత్,రాళ్ళపేట మాజీ సర్పంచ్ పరుశ రాములు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 3వ సారి రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌కు జిల్లా ఉపాధ్యాయురాలు ఎంపిక

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్ర స్థాయిలో జరిగే గణిత సెమినార్‌కు పెద్దపల్లి జిల్లాకు చెందిన గణిత ఉపాధ్యాయురాలు కె.అనిత వరుసగా మూడవ సారి ఎంపికయ్యారు. రామగుండం మండలం యుపిఎస్ దుర్గయ్యపల్లిలో డెప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న గణిత ఉపాధ్యాయురాలు కె.అనిత నేడు హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థలోని గోదావరి భవన్‌లో తమ సెమినార్ ప్రదర్శించనున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే గణిత సెమినార్‌కు ఎంపికైన పెద్దపల్లి జిల్లా గణిత ఉపాధ్యాయురాలు కె.అనితను జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రత్యేకంగా అభినందించారు.

# మోడల్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :**
మ్యాథమెటిక్స్ విద్యార్థుల లైఫ్ లో ప్రధాన ముఖ్యమైన ఘట్టం అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని గణిత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గల మాడల్ స్కూల్లో మ్యాస్ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణితం పై రూపొందించిన వివిధ రకాల మోడల్స్ ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి గణితంపై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. అన్ని పాఠ్యాంశాల కంటే గణితం చాలా ఈజీ అని దీనిపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధను కనపరిస్తే ఈ సబ్జెక్టును మించిన సబ్జెక్టు లేదని అన్నారు. అనంతరం విద్యార్థులు త్రికోణమితి, సంఖ్యా భావనలపై నమూనాలతో పాటు రామానుజన్ చిత్రం, త్రిజామితీయ భావనలు, తెలిపేలా విద్యార్థులు తయారుచేసిన వాటిని విద్యార్థులు ప్రదర్శించగ ఉపాధ్యాయులు సందర్శించి పలువురు విద్యార్థులను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, క్విజ్, గణిత, సూత్రాలు, ఫ్యాన్సీ డ్రెస్, లపై అవగాహన కలిగేలా లఘు చిత్ర నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శివశ్రీ, సంధ్య, అమతుల్ ఆయేషా, సీనియర్ పిజిటి అంజయ్య,ఉపాధ్యాయులు, పిడి కె నాగరాజ్, కంప్యూటర్ సిబ్బంది కె యాదగిరి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారు

## ఫార్ములా ఈ రేసులో ఎలాంటి తప్పిదం జరగలేదు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** మాజీ మంత్రి కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం సరికాదని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు పేర్కొన్నారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ... ఫార్ములఈ రేస్ లో అవినీతి జరిగిందని కేటీఆర్ పై నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టి కేటీఆర్ నుఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు... ప్రపంచ దేశాల్లో ఉన్న ఫార్ములా ఈ రేస్ ను తెలంగాణ రాష్ట్రం హైద్రాబాద్ కు తీసుకవచ్చి బ్రాండ్ ఇమేజ్ పెంచారని... ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఈ స్కామ్, ఆ స్కామ్ లు అని చెప్పుకుంటూ తెలంగాణ ప్రజలను నమ్మిస్తున్నావ్... కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారు..ఫార్ములఈ రేస్ విషయంలో అసెంబ్లీ లో చర్చ పెట్టమంటే ఎందుకు పెట్టడం లేదు... కక్ష సాధింపు చర్యలు... ఓటుకు నోటు విషయంలో జైలుకు వెళ్లిన రేవంత్ రెడ్డి . అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన, ఎన్ని కేసులు పెట్టిన క్ఎదురుకుంటాం... గురుకుల విద్యార్థుల సమస్యలు.. ఫుడ్ పాయిజాన్, పాము కాటు... రోజుకొక సమస్య...అసెంబ్లీ లో చర్చకు ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు... చట్టం, న్యాయం ఉన్నది.. ఈ దుర్మార్గమైన పాలన బందు చేసి.. ని పేరు చిర స్థాయిలో ఉండేలా పాలన చేయు...జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ పక్షాన కేటీఆర్ పై పెట్టిన కేసులపై తీవ్రంగా ఖండిస్తున్నాం.....దావ వసంత సురేష్ మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలు సంవత్సరమైనా అమలు చేయకుండా, ప్రజల గొంతై ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమంగా కేసు పెట్టారని అన్నారు. కేటీఆర్ గారిపై ఫార్ముల ఈ రేస్ విషయంలో కేసులు... ఫార్ముల కు అర్థం తెలువని రరేవంత్రెడ్డి... హెచ్ఎండిఏపరిధి.. దాని ప్రగతిని పెంచే విధంగా చర్యలు చేపట్టవచ్చని చట్టంలో ఉంది.. 55 కోట్లు ఫార్ముల ఈ రేస్ విషయంలో 55కోట్లు చెల్లిస్తే 700కోట్ల లాభం జరిగిందని.. హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని, లండన్, బెర్లిన్ నగరాల్లో చేపట్టే ఫార్ముల ఈ రేస్ హైద్రాబాద్ లో చేపట్టడం... జరిగిందని... అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని... డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని...తెలంగాణ ఖ్యాతిని పెంచిన కేసీఆర్ గారి కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెట్టడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలో రైతులు , నేతన్న ఆత్మహత్యలు మరియు గురుకుల పాఠశాలలో విద్యార్థులు మరణిస్తున్నరు. ఇంతమందిని పొట్టన పెట్టుకున్న ఈ ప్రభుత్వం ఎవరిపైన కేసు నమోదు చేయాలి అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, నాయకులు పడిగేలా గంగారెడ్డి, అమీన్ బాయ్,శీలం ప్రవీణ్, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు,వొళ్ళాల గంగాధర్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ బాక్సింగ్‌లో సత్తా చాటిన గొల్లపల్లి క్రీడాకారులు

**గొల్లపల్లి ,ప్రభాతవార్త:**
జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటి లలో గొల్లపల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల క్రీడాకారులు బంగారు,వెండి పథకాలు గెలుపొంది సత్తా చాటారు. గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ కి చెందిన గోవిందుల జస్వంత్, చేపూరి మోక్షిత, దమ్మన్నపేట కు చెందిన పాదం హర్షిత్, పాదం సాహిత్, భూపతి భార్గవి బంగారు పతకాలు సాధించారు, లక్ష్మీపూర్, దమ్మన్నపేట లకు చెందిన గడప రిషిత్, రాజు కౌశిక్ లు వెండి పథకం సాధించారు. జిల్లాస్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన క్రీడాకారులను డివైస్వో రవికుమార్, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పాదం మహేందర్, గువ్వ శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు మహిపాల్



గోవిందుల జలపతి లు అభినందించారు.
సభ్యులు రాజు రాజేందర్, టిఆర్ఎస్వి రాష్ట్ర
కార్యదర్శి పాదం తిరుపతి ఇతరులు అభినందించారు

# వివేకానందలో వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** స్థానిక వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాల 42 వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ భాజ్పాయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం విద్యాసంస్థల పాత్ర అత్యంత కీలకమని వెల్లడించారు. సెల్ ఫోన్స్ ను సరైన విధానంలో వాడకుంటే విద్యార్థుల్లోని సృజనాత్మకత దహించబడుతున్నది స్పష్టం చేశారు. ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. టెక్నాలజీ మెరుగుపడడంతో కావలసిన స్టడీ మెటీరియల్ ఇంటర్నెట్ నుండి పొందవచ్చు దీంతో వేగంగా విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని వెల్లడించారు. రాష్ట్రాలలోని సంస్కృతులు ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు విశేషంగా అలరించా. బాంగ్రా, బీహు, బంజారా, తెలంగాణ జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులకు అకాడమిక్ డైరెక్టర్ లలిత కుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు వెలిచాల కొండలరావు, డాక్టర్ రఘురామన్, డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, ప్రిన్సిపల్ రేణుక, కరస్పాండెంట్ హరిహర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# రాయికల్ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**రాయికల్, ప్రభాతవార్త :** రాయికల్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రాయికల్ యువజన కాంగ్రెస్ పార్టీ తరుపున నల్ల బ్యాడ్జితో నిరసన తెలియజేస్తూ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. రాయికల్ పట్టణ అధ్యక్షులు మేకల రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య రాకేష్ నాయ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్ గంగాధర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాపురపు రాజు జనరల్ సెక్రెటరీ జలపతి మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, సంతోష్, మసూద్,ప్రధాన కార్యదర్శి, మహిళా ఉపాధ్యక్షులుప్రవళిక సీనియర్ నాయకులు బాపూరపు నర్సయ్య కొయ్యడి మైపాల్ రెడ్డి ఎద్దండి దివాకర్ రెడ్డి తలారి రాజేష్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, రాము, శివ,రాజేందర్ రెడ్డి, అతినేని గంగారెడ్డి, శంకర్, మహేష్, అంజన్న, అశోక్, ప్రసాద్, కిరణ్, సిర్ప సంతోష్, రాంకీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్ పరీక్షలు

**ధర్మారం, ప్రభాతవార్త :** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో డయాబెటిస్ టెస్టింగ్ క్యాంప్ శుక్రవారం రోజున ఉడిపి హోటల్ ఆవరణలో గల శ్యామల నర్సింగ్ హోమ్ ధర్మారంలో 265 మందికి ల్యాబ్ టెక్నీషియన్ సతీష్ ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. షుగర్ తో బాధపడుతున్న వారికి పాటించవలసిన ఆహారం అలవాటులతో పాటు 35 మంది కి. షుగర్ డిటెక్టివ్ అయిన వారిని హాస్పిటలకు రావాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, సెక్రటరీ ఎండి ముజాహిద్, ట్రెజరర్ కట్ట రమేష్, నాడెం శ్రీనివాస్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్: చింత పండు నర్సింగం, లయన్స్ క్లబ్ సభ్యులు అక్కెనపల్లి చంద్రయ్య, కె మనోహర్ మరియు కాంగ్రెస్ నాయకులు బొల్లి స్వామి, ఒరం చిరంజీవి,వ్యాపారవేత్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**సుడా పరిధిలో ప్రణాళికతో అభివృద్ధి**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ప్రజా అవసరాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,ప్రజా పాలనలో అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి హవేలి మున్సిపల్ పరిధిలోని పన్నెండవ వార్డులో శుక్రవారం సుడాకు సంబంధించి ఇరవై లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఒకటవ వార్డు ఆరవ వార్డులలో హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడు తూ అభివృద్ధి,సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక అభివృద్ధి నిలిచిపోయిందని, కొంత మంది మాట్లాడుతున్నారని ఉనికి కోసం వాళ్ళు మాట్లాడుతున్న దాన్ని మేము అభివృద్ధి సంక్షేమం తోనే జవాబు చెబుతామన్నారు.అభివృద్ధి కార్యక్ర మాలను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు.సుడా పరిధిలో పలు అభివృద్ధి కార్య క్రమాలతో పాటు ఇతర నిధులతో కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.సుడా పరిధిలో ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచా ర్జి పురుమళ్ళ శ్రీనివాస్,కొరివి అరుణ్ కుమార్, బాణోతు శ్రవణ్ నాయక్;కొత్తపల్లి టౌన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గౌడ్,కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్,వాసాల రమేష్,రాచకొండ ప్రభాకర్,ఏ్రరం కనుకా రెడ్డి,దుబ్బాస్ కుమార్, జేరిపోతుల వాసు, యాస్వాద రాజ్ కుమార్, వే ముల కవిత, గున్నాల విజయ,బూస స్వాతి, హై మావతి, బూస వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# వరి సీడ్ ఉత్పత్తిదారులకూ బోనస్ చెల్లించాలి

**ఎమ్మెల్యే కవ్వంపల్లి నేతృత్వంలో**

**మంత్రిని కలిసిన సీడ్స్ మెన్**

**అసోసియేషన్ ప్రతినిధులు**



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** వరి సీడ్ విత్తనాల పెంపకందారులకు కూడా 500 రూపాయల బోనస్ చెల్లించాలని సీడ్స్ మెన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృ త్వంలో సీడ్స్ మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్రీ రామకృష్ణ, సంఘ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సన్నరకం వరి పండిస్తున్న రైతులకు ఇస్తున్న మాదిరిగానే వరి సీడ్ పెంపకందారులకు కూడా 500 రూపాయల బోనస్ ప్రకటించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వాల ప్రోత్సాహకా ల వల్ల విత్తన కేంద్రంగా తెలంగాణ ఎదిగిందని, మొక్కజొన్న, పత్తి, వరి, జొన్నలు వంటి పంటల తో 60 నుండి 70 శాతం వరకు విత్తనాలు సరఫరా చేయడం ద్వారా తెలంగాణ ఇప్పుడు దేశవ్యాప్తంగా రైతుల అవసరాలను తీరుస్తున్నదని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో వరి విత్తనోత్పత్తి విస్తీర్ణం రెండు లక్షల హెక్టార్లకు పైగా ఉందని, ఖరీఫ్, రబీలో 110 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి జరిగిందని వారు పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాల లో విత్తనోత్పత్తి ఖర్చు తక్కువగా ఉందని, విత్తన కంపెనీలు తమ విత్తనోత్పత్తి కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తరిస్తున్నా యని, ఆ రాష్ట్రాల్లో విత్తనోత్పత్తిని ప్రోత్సహించ డమే ఇందుకు కారణమని వారు పేర్కొన్నారు. వరి సీడ్ విత్తనాల పెంపకందారులకు ప్రభుత్వ పరంగా చేయూతనందించాలని, సన్న రకం వరి పండిస్తున్న రైతుల మాదిరిగానే వరి సీడ్ ఉత్పత్తిదారులకు కూడా బోనస్ చెల్లించాలని వారు కోరారు. మంత్రి సానుకూల స్పంద నవరి సీడ్ పెంపకందారులకు కూడా బోనస్ కింద 500+ రూపాయలు ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూత్రప్రాయంగా హామీ ఇచ్చారు.ఈ మేరకు ఆయన సంబంధితశాఖ ఉన్నతాధికా రులను పిలిపించి సన్నరకం వరి పండిస్తున్న రైతుల మాదిరిగానే వరి సీడ్ పెంపకందారులకు బోనస్ ఇచ్చే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించారు.మంత్రిని కలిసిన బృందంలో అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్య క్షుడు వై. లక్ష్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శి ఎస్. రమణారా వు,కో శాధికారి తిరుపతిరావు, కార్యవర్గ కమిటీ సభ్యులు పి. శ్రీని వాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,మా నకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అమిత్ షా బేషరత్తుగా క్షమాపణ చెప్పాలి

**యువజన కాంగ్రెస్ నేతలు డిమాండ్**



**మానకొండూర్, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్లో లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భేష్ శరత్తుగా క్షమాపణ చెప్పాలని నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి నేత అమీత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసన గా శుక్రవారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో అలుగునూర్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి యువజన నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిచి వేశాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తొర్రి అరవింద్, ఎల్లాపెల్లి సిద్ధార్థ్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## శిశువు దత్తత



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహంలో పెరుగుతున్న నాలుగు నెలల మగ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా వరంగల్ కు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్ల లు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదిం చాలన్నారు. రక్త సంబంధీకుల నుండి కూడా చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిసిపిఓ పర్వీన్, తేజస్వి పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాకేష్



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్,మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్య వర్గాన్ని ఎన్నికల నిర్వహకులు ముసుకు లక్ష్మారెడ్డి సిరిసిల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ముసుకు లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారులుగా వేల్పుల రాజు, అధ్యక్షునిగా బత్తుల రాకేష్, ఉపాధ్యక్షులుగా నాగేల్లి ఆంజనేయులు, ఎండి రహీముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా బొట్టు శ్రీనివాస్, కోశాధికారిగా బెజ్జంకి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులుగా కొంపెల్లి సతీష్, బొమ్మా డి శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా జావ నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా బొమ్మిడి విజయకుమార్, గోనే విష్ణువర్ధన్, కొమ్మెర రాజి రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు ముసుకు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్ ప్రకటించారు.

## మొగిలిపాలెంలో శుక్రవారం సభ



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** మొగిలిపాలెం ఇస్లాం నగర్ అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ రూరల్ సిడిపిఓ శ్రీమతి హాజరయ్యారు. సూపర్వైజర్ పద్మ పల్లె దవఖాన డాక్టర్ పుల్లారావు మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ తల్లులు పిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి మరియు షుగర్ బోర్డు గురించి కిచెన్ గార్డెన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. కరివేపాకు, మునగ, నిమ్మ చెట్లు పెంచుకోవాలని చెప్పారు. కేంద్రం ఆవరణలో మునగ , నిమ్మ, కరివేపాకు చెట్లు నాటడం జరిగింది డాక్టర్ గారు మాట్లాడుతూ అందరూ తల్లులు వినియోగించుకోవాలని తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, ఆశాలు పద్మ ,పుష్ప అంగన్వాడీ టీచర్లు సౌజన్య, మమత, మహిమ తల్లులు కిషోర బాలికలు పాల్గొన్నారు.

## రక్షణ చట్టం వినియోగదారులకు రక్షణ కవచం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

వినియోగదారుల రక్షణ చట్టం వినియోగదారులకు రక్షణ కవచమని అఖిల భారత వినియోగదారుల సంక్షేమ మండలి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు పల్లపాడు దామోదర్ అన్నారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ లో జిల్లా వినియోగదారుల సలహా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వినియోగదారుల అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... భారతదేశంలో వినియోగదారుల రక్షణ చట్టం 1986 నుండి అమలులో ఉందని, పట్టణ వినియోగదారులకు ఈ చట్టం గురించి కొంత అవగాహన ఉన్నప్పటికి, గ్రామీణ వినియోగదారులకు దీనిపై అవగాహన కల్పించాలని దామోదర్ అన్నారు. వినియోగదారులకు మరిన్ని సేవలను అందించే వినియోగదారుల రక్షణ చట్టం 2019ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని, జిల్లా వినియోగదారుల కమిషన్, రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధికార పరిధిని కూడా విస్తరించిందని ఆయన తెలిపారు. కొత్త చట్టంలో ఆన్‌లైన్ మార్కెటింగ్‌లో తప్పుడు ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని దామోదర్ వివరించారు. నష్టపోయిన వినియోగదారులు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌లో




ఫిర్యాదు చేసి చట్టపరమైన పరిహారం పొందాలని ఆయన సూచించారు. వినియోగదారులు ఇప్పుడు ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా కేసులు నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సలహా సంఘం సభ్యులు కవిరాజ్, ఇందిర, రవీందర్, అక్తర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ ధర్మాన్ని కించ పరిచే విధంగా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు

### హిందూ ఐక్యవేదిక డిమాండ్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

హిందువులపై, హిందూ ధర్మంపై, మన సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీస్తున్న కొన్ని మత సంస్థలు వారి పద్ధతులు మార్చుకోకపోతే హిందూ సమాజం తిరుగుబాటు చేస్తుందని, మన దేశం సొమ్ముతిని మనల్ని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని జమ్మికుంట హిందూ ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అదే విధంగా మన ప్రాంతంలో హిందూ దేవాలయాల్లో కానీ, హిందూ సంస్థలు కానీ, అయ్యప్ప, హనుమాన్ మాలదారులు కానీ ఏ కార్యక్రమం చేపట్టిన కూడా ప్రజలు ఆ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పలు వక్తలు హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలోని వర్తక సంఘం ఫంక్షన్ హాల్ లో నేటి మధ్యాహ్నం హిందూ ఐక్యవేదిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి పలువురి అభిప్రాయాలను వ్యక్తపరిచి మన సమాజంపై చులకన చేసే వారిని సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు గుండా వర ప్రసాద్, ఆకుల రాజేందర్, ఎలిమిలి రాజేంద్ర



ప్రసాద్, సిరిమల్ల జయేందర్, డింగరి రవి కుమార్, శీలం శ్రీనివాస్, సముద్రాల వరప్రసాద్, కపర్తి శర్మ, దుర్గా శర్మ, ఆవాల రాజారెడ్డి, బుర్ర శివయ్య, ఉప్పుల శ్యామ్, ఎక్కడి రగోతం రెడ్డి, కేతిపల్లి మాధవరెడ్డి, కనబోయిన గోపీనాథ్, కొండ్ల నాగేష్, బచ్చు శివకుమార్, యమసాని సమ్మయ్య, దాసరి రవీందర్, పోతిరెడ్డి నాగయ్య, గర్రెపల్లి నిరూపమా రాణి, నాగపూర్ విజయ్, కురుమిళ్ళ అశోక్, శివానందం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్ర పటానికి కాంగ్రెస్ నేతల పాలాభిషేకం

*వీణవంక, ప్రభాత వార్త:*



పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యంగ్య వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో మార్కెట్ డైరెక్టర్ మాడా సునీల్ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ లో అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, రామకృష్ణ, గొట్టే రాజయ్య, మండల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఆర్సీ ని వెంటనే అమలు చేయాలి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు నూతన పిఆర్సీని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికి నేటికి వేయలేదని, వెంటనే పిఆర్సీ అమలు చేయాలని టాప్రా డిమాండ్ చేసింది. శుక్రవారం హుజురాబాద్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్స న్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సీ నివేదికను తెప్పించుకొని ఏమాత్రం ఆలస్యం చేయకుండా నూతన పిఆర్సీని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరుస్తూ ఏరియర్స్ ఏక మొత్తంలో నగదు రూపంగా చెల్లించాలని అన్నారు. జనవరి 2023 నుండి జూలై 2024 వరకు పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లులతో పాటు అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు.

## ఓపెన్ జిమ్ కోసం ఎంపీడీవోకు వినతి అందజేత

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మేజర్ గ్రామపం చాయతీ యువత ఎంతో కాలంగా ఓపెన్ జిమ్ కావాలని ఎదురు చూస్తున్నామని స్థానిక ఎంపీడీవో గుండె బాబు కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని యువకులు ఓపెన్ జిమ్ కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నప్పటికీ అందుబాటులోకి రావడం లేదని, అదే విధంగా ఓపెన్ ట్రాక్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేయాలని ప్రగతి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలసాని చిన్న కుమారస్వామి ఎంపీడీవోను కోరారు. గ్రామ ప్రజలకు, గ్రామ యువతకు ఓపెన్ జిమ్, ఓపెన్ ట్రాక్ అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోడేటి సుందర్, పబ్బు జగన్, ప్రధాన కార్యదర్శి పబ్బు అశోక్, సహాయ కార్యదర్శి పచ్చిమట్ల రాజేందర్ తో సహ పలువురు సభ్యుల సమక్షంలో వినతి పత్రం సమర్పించారు.



## హుజూరాబాద వార్త

### ప్రవర్తన మార్చుకోండి, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి

**రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి**

*డిసెంబర్ 20, ప్రభాతవార్త బాలసముద్రం*

:శుక్రవారం మధ్యాహ్నం హనమ్మకొండ పోలీస్ స్టేషన్లో ఏసిపి దేవేందర్



రెడ్డి హనుమకొండలోని రౌడీ షీట ర్లను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. గతంలో హన ఎమ కొండ నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయడం జరిగింది. ఈరోజు హనుమకొండ సిటీలోని సుమారు 35 మంది రౌడీ షీట్లను పిలిపించి మంచి ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ వద్దని, సత్ప్రవర్తన కలిగి ఉంటే పెట్టిన రౌడీషీట్లు ఎత్తివేస్తామని ఏసీపీ దేవేందర్ రెడ్డి వారికి హిత బోధ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ లా అండ్ ఆర్డర్ సిఐ వై. సతీష్, ఎస్సైలు అశోక్, సతీష్, కిషోర్ లతోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యావిభాగం ) డిసెంబర్ 20:*

హనుమకొండ జిల్లా కేంద్రం లోని ఏకశిలా పార్క్/ ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె దీక్ష శిబిరాన్ని వరంగల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సీతంపల్లి రవీందర్ సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీతంపల్లి రవీందర్ మాట్లాడుతూ గత గత 16 రోజులుగా పాఠశాల విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు వెళ్లడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడిందని, ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చి, సమ్మె విరమింప చేయాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు, జాయింట్ సెక్రెటరీ నరసింహచారి, శ్రీనివాస్ సమ్మిరెడ్డి, సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రథమ సంవత్సరం తరగతులకు హాజరు కావాలి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం)డిసెంబర్ 20: ఈ*

ఆదివారం డిసెంబర్ 22 వ తేదీన అంబేద్కర్ సర్వత్రిక విశ్వవిద్యాలయం తరగతులను నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌మరియు కోర్సు కోఆర్డినేటర్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఆచార్య జ్యోతి తెలిపారు. ఇందులో భాగంగా ప్రథమ సంవత్సరం ఎంఏ ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అలాగే ఎమ్మెస్సీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటోనీ, జువాలజీ మరియు మ్యాథమెటిక్స్, ఎం కామ్, లీలిబ్లీ మరియు తీలిబ్లీ తరగతులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిస్తామని విద్యార్థులు అందరూ హాజరు కావలసిందిగా కోరనైనది

### కొమురయ్యకు ఘన సన్మానం

*ప్రభాతవార్త సుబేదారి :*

వరంగల్ నగసుబేదారిర్సు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ సమావేశంలో ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు (సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్) ఈ కొమురయ్యను సన్మానించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ పూసారం అధ్యక్షతన శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సతీష్, పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కేరళ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసే విధానం మానుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేరళ వామ పక్ష ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని కేంద్రంలోని బిజెపి మానుకోవాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ కార్మికులకు యూనియన్ నాయకులు కరప త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నాయ కత్వంలోని ఎన్డిఎ కూటమి కార్పొరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా కేరళలో వామపక్ష ప్రభుత్వం తనకున్న పరిమితులు, వనరులు, అధికారాలతో ప్రజలకు మేలు చేస్తుందని, బిజెపి ప్రభుత్వం కేరళకు సహకరించకుండా వారి హక్కులను హరిస్తూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పెడుతూ రాజకీయంగా దాడి చేస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కేరళ ప్రజల హక్కులకు అండగా ప్రజలంతా నిలబడాలని, వామపక్ష ప్రత్యా మ్నాయ విధానాలను బలపరుద్దామని, ఇందులో భాగంగా ఈ నెల 11 నుంచి 21 వరకు కేరళ సంఘీభావ దినంగా పాటించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దండ రాఘవ రెడ్డి, కాదాసి మల్లేష్, ఎండి.యాకుబ్, ఎండి.షమీమ్, ఎం.రవి, కనకయ్య, మల్లయ్య, సంపత్, సత్తయ్య, హనుమయ్య, మహమూద్, నారాయణ రెడ్డి తదితరులున్నారు.

# కళ్లకు నల్లగంతలు కట్టుకొని సిఐటియు నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.




డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానపరుస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ వద్ద కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి మాట్లాడుతూ మనువాదం తలకెక్కిన బిజెపి, ఆర్ఎస్ఎస్ గత ఎన్నికల్లో తమకు 400 ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని చెప్పిన వారికి ప్రజలు బుద్ధి చెప్పి గతం కంటే కూడా తగ్గించి 240 సీట్లకే పరిమితం చేసినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదని అన్నారు. కార్పొరేట్, మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న వీరు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు రక్షణ కల్పిస్తున్న రాజ్యాంగంలోని మౌలిక స్వభావాలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, ఫెడరలిజం, సోషలిజంలను తొలగించాలని చూస్తున్నారని అన్నారు. మనువాద విధానాల అమలుకు రాజ్యాంగం, దాన్ని రూపొందించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అడ్డంకుగా భావిస్తున్నారని, అందుకే అమిత్ షా అక్కసుతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమాన పరుస్తూ మాట్లాడారని అన్నారు. వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, నాంసాని శంకర్, కాదాసి మల్లేష్, పి.సునీత, దేవక్క, లక్ష్మణ్, లక్ష్మయ్య తదితరులున్నారు.

# ఖో ఖో జాతీయ స్థాయికి వైష్ణవి ఎంపిక

**-అభినందించిన సిఐ సుబ్బారెడ్డి**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు సుల్తానాబాద్ కు చెందిన వైష్ణవి ఎంపికైంది. ప్రతిష్ఠాత్మకంగా సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసిన ఖోఖో కేలో ఇండియా శిక్షణ శిబిరం సెంటర్ నుండి ఖోఖో అంతర్జాతీయ క్రీడాకారుడు, పెద్దపెల్లి జిల్లా కేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ శిక్షణలో జాతీయస్థాయి ఖోఖో క్రీడలో వైష్ణవి ఎంపిక కావడం జరిగింది. ఈనెల డిసెంబర్ 26నుండి 30వరకు కేరళరాష్ట్రంలోని తిరుచనాపల్లి శాతవాహన యూనివర్సిటీలో జరుగు ఖోఖోలో జాతీయ స్థాయిలో పాల్గొననుంది. ఎంపిక పట్ల డివైఎస్ ఓ సురేష్ , స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ , సిఐ సుబ్బారెడ్డి, పిఈటీ దాసరి రమేష్ , పి.డిలు శంకరయ్య, శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు గాజుల రాయమల్లు, పారుపల్లి ఉమాపతి, కుమార్ కిషోర్, రవీందర్, ప్రసాద్, మహేందర్, యూనిస్ పాషా, పారుపల్లి గుణపతి, ముస్తఫా, పిడి ప్రణయ్, ఏలేటి సంపత్, కుమార్, అజ్జు తదితరులు జాతీయ స్థాయిలో ఎంపిక అయిన వైష్ణవికి కేలోఇండియా కోచ్ గేల్లు మధుకర్ యాదవ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించిన డిపిఓ

ఓదెల ప్రభాత వార్త:



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఓదెల మండలంలోని కొలనూర్ అదేవిధంగా గోపరపల్లి గ్రామాలలో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్నారు ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఈనెల 25.12.2024 రోజు వరకు పూర్తి చేయాలని సంబంధిత తెలిపినారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీ లలో 100 టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎంపీఓ యం. డి షబ్బీర్ పాష, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కె శ్రీనివాస్, పి నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ పై దాడిని ఖండించిన బీజేపీ మండల శాఖ

జూలపల్లి,ప్రభాతవార్త:



భారతీయులకు పవిత్రమైన పార్లమెంట్ లో రాహుల్ గాంధీ భారతీయ జనతా పార్టీ సీనియర్ ఎంపీ ప్రతాప్ సారంగి పై ప్రత్యక్ష దాడి,మహిళా ఎంపీ ల పట్ల దురుసుగా ప్రవర్తించడం పట్ల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నే ఎన్నికల్లో అంబేద్కర్ ను ఓడించి అవమాన పరచిందన్నారు.ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కి కనీస గుర్తింపు ఇవ్వలేదన్నారు.అంబేద్కర్ పేరును పలికే అర్హత కూడ కాంగ్రెస్ కు లేదన్నారు.బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చి గౌరవించిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంకెండ్ల నర్సయ్య,బొజ్జ సంపత్,సంగ్నె వేణు,కొమ్ము ఐలయ్య,నాడెం రాజయ్య,నల్ల గంగారెడ్డి,గుమ్మడి శంకరయ్య,బుసారపు రవీందర్ గౌడ్,లక్కకుల సంజయ్,మాధను హర్ష వర్ధన్,గుంటి అశోక్,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నాయకుల అరెస్టు

ఓదెల,ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా చలో హైదరాబాద్ కు తరలి వెళ్లే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లోని ఆటో యూనియన్ అధ్యక్షులను,ఉపాధ్యక్షులను , యూనియన్ నాయకులను పోత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి ముందస్తుగా అరెస్ట్ చేసినారు ఈ కార్య క్రమంలో ఓదెల మండలంలోని ఆటో యూనియన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు నాయకులు తుడి శంకర్ శాతల్ల కుమార్ జెట్టి కుమార్ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్ రంగు ఆనంద్ ప్రశాంత్ తిరుమల్ నగేష్ లు ఉన్నారు



# పెద్దపల్లి వార్త

# ఉత్తమ గృహాల ఎంపిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని ఉత్తమ పర్యావరణ హిత గృహాల పోటీల్లో భాగంగా ఉద్యోగులు నివసించే గృహాలను, వారు పెంచుకున్న మొక్కలను, ఇంటి పరిసరాలు, వాతావరణం, అలంకరించుకున్న విధానాన్ని ఎంపిక కమిటీ సభ్యులు శుక్రవారం పరిశీలించారు. గృహ శోభ పోటీలో 8 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, వారిలో ఎంపికైన గృహస్థులకు సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్ తదితరులున్నారు.

# విధుల్లో కార్మికులు రక్షణతో పని చేయాలి

**- ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో రక్షణే ప్రథమమని, డ్యూటీలో రక్షణతో కార్మికులు పని చేయాలని, ప్రమాదాన్ని ప్రమాద పరిస్థితులను గమనిస్తూ విధులు నిర్వహించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి అన్నారు. మణుగూర్ పికె ఓసిపి 2 ప్రమాదంలో ఆపరేటర్ మూల్ చంద్ మృతి పట్ల ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్ వద్ద శుక్రవారం ఐఎన్‌టియుసి నాయకులు, కార్మికులు సంతాపం ప్రకటించారు. అనంతరం రక్షణ అధికారి పి.శ్రీనివాస రావు, షిఫ్ట్ ఇన్‌ఛార్జి ఎల్.వినాయక్‌లతో ఏర్పాటు చేసిన రక్షణ అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తి సాధనలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా, రక్షణ లేని పరిస్థితుల్లో పై అధికారులకు తెలియజేయాలని, పని ఒత్తిడి, రక్షణ లేని విషయాలలో ఐఎన్‌టియుసి పక్షాన మాట్లాడుతామని అన్నారు.

# ఆంగ్ల ఉపాధ్యాయునికి ఉత్తమ ప్రశంసా పత్ర పురస్కారం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఆంగ్ల ఉపాధ్యాయునికి ఉత్తమ ప్రశంసాపత్ర పుర స్కార అవార్డు దక్కింది. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన ఒల్లాల శ్రీనివాస్ సుల్తానాబాద్ మండలం లోని సాంబయ్య పల్లి లోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా బోధిస్తున్న డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్ కు పాండిచ్చేరి రాష్ట్రంలోని పాండిచ్చేరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పిమ్స్ వారు ప్రతిసంవత్సరం ప్రదానం చేసే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రశంసా పత్రం 2024 సంవత్సరానికి గాను పాండిచ్చేరి లో జరిగిన అంతర్జాతీయ సెమినార్ లో ప్రదానం చేసా రు. ఒల్లాల శ్రీనివాస్ ఆంగ్లభాషను సులభంగా భోదిస్తూ విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందిస్తూ,విద్యార్థులకు ఆంగ్లభాషపట్ల ఆసక్తిని రేకెత్తి స్తున్నారు. గతంలో శ్రీనివాస్ అనేక అంతర్జాతీయ జాతీయ పుర స్కారాలు పొందారు. అంతర్జాతీయ జాతీయ సెమినార్ల లో ఇరవైకి పైగా పరిశోధన పత్రసమర్పణాలు చేస్తూ ఆంగ్లభాషలో అనేక వర్క్‌షాపులను నిర్వహిస్తూ రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసును మైనా రిటీ గురుకుల పాఠశాల సమన్వయకర్త ఆర్ ఎల్ సి సురేష్ ,పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయబృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

# కేంద్ర మంత్రి అమిత్ షా ను పదవి నుండి బర్తరఫ్ చేయాలి

..మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా కలిచి వేశాయని, బిజెపి నాయకత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ డిమాండ్ చేశారు. సనాతన ధర్మానికి, అంబేద్కర్ కు మధ్య చిచ్చుపెట్టి దేశంలో అల్లకల్లోలం సృష్టించడానికి ప్రయత్నం చేయటం బాధ్యత యుతమైన పదవిలో ఉన్న అమిత్ షా కు తగదన్నారు. రాజ్యాంగంపై అవ గాహన లేని వ్యక్తి కేంద్ర మంత్రి పదవిలో ఉండటం దేశ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అభివర్ణించారు. పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వాఖ్యా నించిన అంబేద్కర్ ను అభిమానించే కోట్లాది మంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజల మనోభావాలను అమిత్ షా అవమానపరిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని బిజెపి, ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. గతంలో కూడా అనేకసార్లు కేంద్ర మంత్రులు, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం రిజర్వేషన్లను సమీక్షించాలని, భారత రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని, మొన్నటి ఎన్నికల సమయంలో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రాయలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాదిమంది దళితులు,గిరిజనులు, బలహీన వర్గాల గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించకపోక ప్రధాని నరేంద్ర మోడీ సమర్ధించే విధంగా మాట్లాడడం సరికాదన్నారుకేంద్ర హెంమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల పట్టణ అధ్యక్షులు చిలుక సంజీవ్, పాలూరి ప్రసాద్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, ఎలుగు రాజేందర్, అజయ్ బాబు, సోమిడి శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, కొత్తూరి అజయ్,సాయి మనిదీప్ పాల్గొన్నారు

## అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వాక్యాలను నిరసిస్తూ నిరసన

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండల,అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగారాజు ఆధ్వర్యంలో పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా డా.బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసన తెలిపారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం, పాలభిషేకం చేశారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేధావిగా విద్యావేత్తగా పేరు పొందిన, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పలాలను అనుభవిస్తూ, దేశ పరిపాలన చేస్తూ, పార్లమెంటులో నిండు సభలో ఆయనను కించపరిచేలా, బడుగు బలహీన వర్గాల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన అమిత్ షాను వెంటనే కేంద్ర హోం మంత్రి పదవి నుండి భర్తరాఫ్ చేయాలని, కోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు, సెక్రటరీ అరవింద్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, కడారి రాజలింగం, విజయ్, ప్రభాకర్, డేవిడ్, శ్రీనివాస్, ప్రసాద్, అజయ్, విజయ్ రాజ్, రాజేందర్, సంజీవ్, అనిల్, హరీష్, శ్రీనాథ్, సాయి, క్రాంతి, శ్రీకాంత్, కార్తీక్, మహేందర్, హరీష్, నరేష్,అనిల్, హరీష్, రమేష్, వెంకటయ్య, లచ్చయ్య, ప్రదీప్, రత్నయ్య తదితర సంఘ యువకులు పాల్గొన్నారు

## మల్యాల లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

మల్యాల, ప్రభాతవార్త



పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసిస్తూ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పాలా భిషేక నిర్వహించారు, ఈ సందర్భంగా,బిజెపి ఎంపీలు అందరూ వెంటనే మూకుమ్మడిగా రాజీనామా చేసి అయోధ్యలో కట్టిన రామ మందిరంలో రామ,,,కృష్ణ అంటూ నిత్యం భజన చేస్తూ ఎంపీ ఎమ్మెల్యేలు స్వర్గానికి వెళ్లాలని నినాదాలు చేశారు, కార్యక్రమంలో ముప్పారపు రవీందర్, అంబేద్కర్ సంఘ నాయకులు ఈశ్వర్, బాబు, రవి, వెంకటస్వామి, తిరుపతి, అనిల్, అలంకారం ,నివాస్, నరసయ్య ,ప్రశాంత్, మహేష్, గంగాధర్ ,ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు

## చదువుపై ఆసక్తి ఉంటే అగ్రస్థానంలో ఉంటారు



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకుంటే అగ్రస్థానంలో ఉంటారని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్ ఓప్లాంట్ ను ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు ప్రతి విద్యార్థి నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని సూచించారు విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులు అవుతారని అన్నారు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలలను సహకారం చేయాలని కోరారు 10వ తరగతిలో 10 జీపీఏ సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ పాఠశాల కమిటీ చైర్మన్ మాచర్ల మంజుల మహిళా సంఘం అధ్యక్షురాలు చులుముల స్వప్న పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అయ్యప్ప ఆలయంలో శత కలశాభిషేకం, అభిషేకాలు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని ఓ రై గడ్డ ప్రాంతంలో గల శ్రీ హర హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ 8 వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకాలు, శత కళాశాభిషేకాలు ,ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో ఆలయ వ్యవ స్థాపకులు నిర్వాహకులు మిట్టపల్లి లక్ష్మీనారాయణ తోపాటు అయ్యప్ప దీక్షపరులు, భక్తులు పాల్గొన్నారు



చొప్పదండి వార్త



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల జడ్జి

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి నీలిమ తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆలయంలోశ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించు కున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మహా మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు, కాగా ఆలయం తరఫున సూపర్డెంట్ హరిహరనాథ్ జెడ్జిని శాలువాతో సత్కరించి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు, కార్యక్రమంలో మల్యాల ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తో పాటు అర్చకులు అధికారులు పాల్గొన్నారు

## అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు ఎల్లబోతారం గ్రామానికి చెందిన చల్ల కవిత చంద్రా రెడ్డి దంపతుల కుమారుడు చల్ల శివారెడ్డి18,116/ రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, ఎలిగేటి రాములు, మునిగాల సుధాకర్, బొద్దుల వెంకన్న, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పిట్టల సురేశ్, పిల్లి సాయిచందు మరియు స్వాములు ఉన్నారు.

## హమాలి కార్మికుల కుదుప్పట్ల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ తొడుపునూరి లక్ష్మయ్య పుట్టిన రోజు సందర్భంగా చలికి ఇబ్బంది పడుతున్న రైస్ మిల్లు లో పని చేస్తున్న 30 మంది హమాలీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం కోశాది .కారి తొడుపునూరి సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, కొల్లూరి జితేందర్, సభ్యులు మాదూరి శ్రీనివాస్, నలుమాచు సుధాకర్,వల్లాల జగన్, సిరిపురం రాజు, తాటి పెల్లి అంజయ్య మరియు తొడుపునూరి వెంకటేష్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి

**- బీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**

వేములవాడ, ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ను అగౌరవపరిచే విధంగా పార్లమెంట్లో వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి, రాజీనామా చేయాలని బీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరతరాలుగా అవమానాలకు, అణిచివేతకు, అంటరానితనానికి గురై ఒక వర్గం చేతుల్లో బానిసలుగా మిగిలిపోయిన ఈ దేశంలో నూటికి తొంబై శాతం ఉన్న ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా వారి చీకటి బతుకుల నుంచి వెలుగుల వైపు నడిపించి, వారికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడని, అలాంటి వ్యక్తి పేరుకు బదులు దేవుని పేరు తలిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తుందని అనడం బిజెపి నేతలకు బిజెపి పార్టీకి అంబేద్కర్పై ఎంతటి ద్వేషం ఉందో అర్థమవుతుందని అన్నారు. వెంటనే అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తూ, బిజెపి కార్యాలయాలను ముట్టడిస్తామని, ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు మధు, నాగరాజు, సాయి, ప్రశాంత్, వంశీ, వినోద్ తదితరులున్నారు.

# చందుర్తి మోత్కరావుపేట రహదారికి స్టేజ్ వన్ అనుమతులు మంజూరు

**- ఉత్తర్వులు జారి చేసిన ప్రభుత్వం**

చందుర్తి డిసెంబర్ 20 ప్రభాతవార్త:

చందుర్తి, మేడిపల్లి, భీమారం మండలాల ప్రజల చిరకాల కోరిక చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోతున్నాయి, రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు జారీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరామెంట్, ఫారెస్ట్, క్లైమేట్ వారు అనుమతులు జారీ చేశారు. చందుర్తి మోత్కరావుపేట గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం పూర్తయితే మేడిపల్లి మండల నుండి వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు, హైదరాబాద్ వెళ్లే వారికి కూడా సమయం దూర భారం తగ్గనుంది. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ గతంలో అనేక ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే, ప్రస్తుతం ప్రభుత్వ విప్ హోదాలో అటవి శాఖ అనుమతులు మంజూరి కోసం మంత్రులను, అధికారులను కోరారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు రావడం పట్ల ప్రభుత్వ విప్ ఇందుకు సహకరించిన కేంద్ర మంత్రివర్యులకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవి శాఖ మంత్రి కొండ సురేఖ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి మొదటి దశ అనుమతులు రావడం పట్ల చందుర్తి, మేడిపల్లి మండల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# తప్పిపోయిన చిన్నారి అప్పగింత

వేములవాడ, ప్రభాతవార్త.



తప్పిపోయిన రెండు సంవత్సరాల చిన్నారిని వేములవాడ పట్టణ సిఐ బి.వీర ప్రసాద్ తల్లిదండ్రులకు శుక్రవారం అప్పగించారు. బంధువుల పెళ్లి కోసం కొడిమ్యాల నుంచి రమేష్ రమ్య దంపతులు గురువారం వేములవాడకు వచ్చారు. రాత్రి బంధువుల ఇంటి వద్దనే ఉండగా, తెల్లవారు జామున వారి కూతురు రెండు సంవత్సరాల చిన్నారి హన్సిక తప్పిపోయింది. ఆడుకుంటూ రోడ్డు దాటి ముందుకు చాలా దూరం వెళ్లింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరకలేదు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే దర్యప్తులో భాగంగా ప్రభుత్వ అనే యువకుడికి పాప దొరకడంతో పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆ చిన్నారిని వేములవాడ పట్టణ సిఐ బి.వీర ప్రసాద్ తల్లిదండ్రుల దరికి చేర్చారు. తప్పిపోయిన తమ కూతురుని గుర్తించి అప్పగించిన పోలీసులకు, యువకునికి ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ప్రొటోకాల్ ఏఈఓ అశోక్ శాలువాతో సత్కరించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎన్.రాజేందర్, ఆలయ సిబ్బంది ఉన్నారు.


# ఎస్సై అంజయ్యకు ఎన్నారై సన్మానం

చందుర్తి డిసెంబర్ 20 ప్రభాతవార్త

చందుర్తి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన బొమ్మన వేని అంజయ్యను చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే రాములు శుక్రవారం శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త సత్తయ్య, టిఆర్ఎస్ నాయకులు లింగాల మల్లయ్య పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

చందుర్తి డిసెంబర్ 20 ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా సాక్షి దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ ఊరడి మల్లికార్జున్ మాతృమూర్తి రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పరామర్శించి రామవ్వ చిత్రపటానికి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు ఫిరోజ్ పాష, సీనియర్ నాయకులు బైరగోని నందు గౌడ్, నాయకులు శ్రీనివాస్, అనిల్ చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

# అమిత్ షా ను కేంద్ర మంత్రిగా బర్తరఫ్ చేయాలి


చందుర్తి,డిసెంబర్ 20:



ప్రభాతవార్త రాజ్యసభలో అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై వెంటనే బర్తరఫ్ చేయాలని మండల మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు, కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కన్వీనర్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల కమలాకర్, నాయకులు దేవ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి ఎస్ఐకి సన్మానం

చందుర్తి డిసెంబర్ 20 ప్రభాతవార్త



చందుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బొమ్మన వేని అంజయ్య ను ఎన్నారై మోతె బాబు, మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల బాబు శుక్రవారం శాలువాలతో సన్మానించారు,




# అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయ హుండీ కౌంటింగ్హుండీ కౌంటింగ్

**-పర్యవేక్షించిన ఆలయ ఈవో మారుతి**

వేములవాడ రూరల్ :

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం ఆలయ ఆవరణలో నిర్వహించారు ఈ హుండీ లెక్కింపులో 5 మాసాలకు గాను 417938 రూపాయల నగదు వచ్చినట్లు ఆలయ ఈఓ మారుతీ తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది , సిరిసిల్ల సత్యసాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంఘం విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా జాగిరి కిరణ్ గౌడ్ నియామకం

వేములవాడ రూరల్:



జాతీయ బీసీ సంఘం విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా జాగిరి కిరణ్ గౌడ్ ను నియమించినట్లు జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాం తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో కిరణ్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం కిరణ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థి సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని, సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటానని అన్నారు తన నియామకానికి సహకరించిన బిసి సంగం జిల్లా అధ్యక్షుడు పరశురాం కు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కాసర్ల అరుణ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు అలాగే సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పరిశీలించిన డిపిఓ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య శుక్రవారం పరిశీలించారు. మండలంలోని సుద్దాల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తో కలిసి పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రామీణ మండలంలో ప్రజా పాలన సమయంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు మొత్తము 11,268 మంది దరఖాస్తు చేసుకొన్నారని, ఇప్పటివరకు 5470 ఇండ్ల సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వము నిర్దేశించిన లోపు పూర్తిస్థాయిలో సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షాను పార్లమెంటు నుండి డిస్క్ క్వాలిఫై చేయాలి

### -యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌సి ఐ నాయకులు డిమాండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర మంత్రి అమిత్ షా ను పార్లమెంటు నుండి డిస్క్ క్వాలిఫై చేయాలని యూత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయకులు పేర్కొన్నారు జగిత్యాల యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేయడం జరిగింది .యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు స్వామి రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం రాసిన అంబేద్కర్ నీ అవమానించిన అమిత్ షా ని వెంటనే పార్లమెంట్ నుండి డిస్క్వాలిఫై చేయాలని యూత్ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నాము ..! యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ వినూత్న రెడ్డి మాట్లాడుతూ అంబేట్కర్ గారిని అవమానించిన అమిత్ షా గారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ తరుపున విజ్ఞాప్తి చేసారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వాళ్లనే మన దేశం సక్రమంగా నడుస్తుంది. అదే రాజ్యాంగాన్ని వల్ల మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది . తెలంగాణ లో ప్రతి ఒక్క ఊరిలో అంబేట్కర్ గారి విగ్రహాలు ఉంటాయి . అలాగే దేశం మొత్తం లో అన్నిటికంటే ఎక్కువ అంబేట్కర్ గారి విగ్రహాలు ఉన్నాయి .అలాంటి అంబేట్కర్ నీ అవమానించడాన్ని యూత్ కాంగ్రెస్ తరుపున ఖండిస్తున్నాము. మొన్నటి రోజున పార్లమెంట్ లో ఢ్రా బి ఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమితాషా గారు చేసిన విరోచత వాక్యాలను వెనుక్కి తీసుకోవాలని కోరారు. ఈ రోజుకు వార్డ్ మెంబెర్ స్థాయి ఎలక్షన్ ను మొదలుకొని సర్పంచ్ ఎంపీటీసీ, మ్మెల్యే ఎంపీ పార్లమెంట్ సభ్యుల వరకు రిజర్వేషన్ ఈ అవకాశం వచ్చింది అంటే ఇది అంబేద్కర్ గారి కృషి ఏ దాన్ని ఆలోచించకుండా అమితాషా అలాంటి వాక్యాలు చేయడాన్ని కండి స్తున్నాం వెంటనే యావత్ దేశానికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నము. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామిరెడ్డి, వినూత్నరెడ్డి, భార్గవ్, సందీప్, భూమారెడ్డి ,హరీష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషన్ యూనియన్ నాయకుల అరెస్టు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### -గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు వైద్య సంపత్ కుమార్

జూలపల్లి, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంపీడబ్ల్యూ పెంచాలని, గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రతను కల్పించాలని, ఇందిరా పార్క్ ధర్నాకు 17వ తారీకు పిలుపునిస్తే జూలపల్లి పోలీస్ వారు అక్రమంగా 20వ తారీకు అరెస్టు చేయడానికి ఖండిస్తున్నాం అని తెలిపారు. మా వర్కర్ యూనియన్ వారిని ఏ మండలంలో అరెస్టు లు చేయలేదు. కేవలం జూలపల్లి మండలంలోని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ వర్కర్ యూనియన్ సిబ్బంది వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్ప సత్యం, రెడ్డి మల్ల నగేష్, మల్లయ్య, ఎండి అప్సర్ లు ఉన్నారు.

## అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### -ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మామిడిపల్లి చంద్రశేఖర్, జిల్లా సెక్రెటరీ మానుమండ్ల శ్రీనివాస్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడుతూ చిన్న చూపు తో అంబేద్కర్ ని అవమా నించే విధంగా ప్రోత్సహించారని ఆ మాటలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా అంబేద్కర్ మండల అధ్యక్షులు మామిడిపల్లి పల్లి చంద్రశేఖర్, జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును హేళనగా మాట్లాడడం అంటే భారతదేశాన్ని హేళనగా మాట్లాడడమేనని, అమిత్ షా కళ్ళు అధికార గర్వంతో నెత్తికెక్కాయని విమర్శించారు. అంబేద్కర్ దేశ అభివృద్ధికి దిక్చూచి అంబేద్కర్ పేరు అనేది ఈ దేశంలో ఈ క్వాలిటీ ప్రిన్సిపుల్ అని ఈ దేశంలో 85 శాతం మంది ప్రజల ఫ్యాషన్ అంబేద్కర్ పేరని తెలిపారు. అమిత్ షా కు అధికార గర్వంతో కళ్ళు నెత్తికెక్కి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సమాజంలో అలజడి సృష్టించాలని కుట్రలో భాగమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అమీషాపై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి కాంతయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు నేరువాట్ల ఆనంద్, మానుమండ్ల వేణు, సిపెల్లి అంజయ్య, ఒల్లాజీ శ్రీనివాస్, ముమ్మాడి రవి, సంకెళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాత్మక సమావేశాలతో సమస్యలు పరిష్కరిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



నిర్మాణాత్మక సమావేశాలతో సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2వ ఇంక్లయిన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. నవంబర్ 28న డైరెక్టర్ పా లెవల్‌లో నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో పది ముఖ్యమైన డిమాండ్లను పెట్టగా, యాజమాన్యం కొన్ని అంగీకరించిందని, మిగతావి సిఅండ్ఎండి స్థాయిలో జరిగే సమావేశంలో పరిష్కరిస్తామని అన్నారు. ఆర్జీ 1 ఏరియాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి నవంబర్ 30న యాజమాన్యంతో మాట్లాడామని, కొన్ని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారని, మిగతావి కార్పొరేట్ స్థాయిలో జరిగే సమావేశంలో పరిష్కరిస్తామని అన్నారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలని సింగరేణి కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 22న గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగే యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీను, ఎస్. వెంకట్ రెడ్డి, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, పి. రవి, పెద్దెల్లి శంకర్, సానా జలపతి, జోసెఫ్, ఎల్. రమేష్, ఎస్‌కె. అజీం పాషా తదితరులున్నారు.




## ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

### - డయల్ యువర్ డిఎంలో డిఎం శ్రావణ్‌కుమార్

మంథని – ప్రభాతవార్త



మంథని ఆర్టీసీ డిపో పరిదిలోని ప్రయాణికుల సమస్యలను పరిష్కరించే విధంగా తాము ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మంథని ఆర్టీసీ డిఎం శ్రావణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమంలో బాగంగా ప్రయాణికులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాదానాలు చెప్పారు, ఈ సందర్భంగా ప్రయాణికులు అడిగిన వాటిలో మంథని నుండి జమ్మికుంట నైట్ సర్వీసును పునరుద్దరించాలని అదేవిధంగా మంథని నుండి పలిమెలకు బస్ సర్వీసును నడిపించాలని, కాళేశ్వరం నుండి వేములవాడకు బస్సును నడిపించాలని, పెద్దపల్లి రైల్వేస్టేషన్‌కు బాగ్యనగర్ రైలుకు అందించే విధంగా బస్సు నడిపించాలని అదేవిధంగా పలువురు ప్రయాణికులు డిఎంను కోరారు. కాగా డిఎం శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులు అడిగిన వాటికి కొత్తబస్సులు వచ్చాక ఉన్నతాధికారులతో మాట్లాడి బస్సు సర్వీసులను నడిపిస్తామని తెలిపారు.

## కేంద్ర హోంమంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### - కాంగ్రెస్ ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడు సత్యం

మంథని – ప్రభాతవార్త



పార్లమెంటులో భారతరత్న బిఆర్ అంబేద్కర్‌ను అవమాన పరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం డిమాండ్ చేశారు. పారమెంటులో ప్రతిపక్షనాయకుడు రాహూల్‌గాంధీని ఉద్దేశించి మాట్లాడిన అమిత్‌షా అంబేడ్కర్ అనే పదం ఫ్యాషన్ అయినదంటూ హేళనగా మాట్లాడటం ఎంతవరకు సమం జసమన్నారు. దేశ శాంతిభద్రతలకు విఘాతం కల్గించే విధంగా మాట్లాడిన హోంమంత్రిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి జానీ, నాయకులు కాసిపేట బాపు, అక్కపాక సదయ్య, రోడ్డ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించేందుకు పోటెత్తిన భక్తజనం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రానికి శుక్రవారం భక్తజనం పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లు నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి సుమారు 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వత్రాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల నూతన కమిటీ ఎన్నిక,

### మండల అధ్యక్షులుగా గజ్జెల రాజేశం ,

ఎండపల్లి, ప్రభాతవార్త,

మండలంలో శుక్రవారం రోజున ఉపాధి హామి క్షేత్ర సహాయకుల మండల



నూతన సంఘం, జగిత్యాల జిల్లా కోశాధికారి కాసం సంతోష్ జిల్లా కమిటీ సభ్యులు వడకాపురం అశోక్ ఆధ్వర్యంలో,ఎన్నిక జరిగింది, అధ్యక్షులుగా గజ్జెల రాజేశం, గొడిసెల పేట, ప్రధాన కార్యదర్శిగా దమ్మాల సురేష్ మారేడుపల్లి, కోశాధికారిగా ఆషాడపు సరిత, సూరారం ఉపాధ్యక్షులుగా జుంజుపల్లి సురేష్ చెర్లపల్లి, సలహాదారుగా బొంగాని శ్రీనివాస్, రాజారాంపల్లి,కి చెందిన వారు ఏక ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది, సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, తమ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి,పరిష్కారం దిశగా కృషి చేస్తానని వారు తెలిపారు,,అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు, నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులను అభినందించారు,

## బేటి బచావో బేటి పడావో మహిళ సాధికారిక సంఘం అవగాహన సదస్సు

బుగ్గారం ప్రభాతవార్త 20

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శుక్రవారం మహిళ సాధికారత సంఘం ఆద్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకం లో భాగంగా, తులసి గ్రామైక్య సింఘం మీటింగ్లో పాల్గొన అనంతరం బుగ్గారం మండలం ZPHS హై స్కూల్లో అవార్నేస్స్ ప్రోగ్రాం చేపట్టారు బేటి



బచావో బేటి పడవో స్కీం గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్ ఫోన్ సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టంల మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది ఆడపిల్లల భవిష్యత్తు కొరకు సుకన్య అభివృద్ధి యోజన ఎల్ఐసి సఖి భీమ యోజన గురించి వివరించడం జరిగింది, ఆడపిల్లలకు అత్యవసరాల్లో హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వివరించడం జరిగింది, టోల్ ఫ్రీ నంబర్స్ 100,112, 181,14567, 1098,1930. మైనర్ పిల్లలకి pocsoఆక్ట్ పొక్సో చట్టం గురించి వివరించడం జరిగింది,సైబర్ క్రైమ్ వాళ్ళ జరిగే ప్రమాదాల గురించి వివరించారు మహిళ సాధికారత కేంద్రం టీం గౌతమి,స్వప్న,హే మస్కూల్ ఇన్చార్జి హెడ్ మాస్టర్ రవి ప్రసాద్ మహిళ సంఘం వి ఓ శ్వేత పాల్గొన్నారు

## అన్యమత ప్రచారం పై చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఫిర్యాదు

ధర్మపురి ప్రభాతవార్త

తమ మతానికి చెందినవారెవరు లేని ప్రాంతంలో ఆరాధన పేరుతో కొందరు వ్యక్తులు అన్యమత ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ , ధర్మపురి హిందూ ఐక్యవేదిక సభ్యులు శుక్రవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి వచ్చి బహిరంగ సభకు సంబంధించి పోస్టర్ విడుదల చేశారని , ఆరాధన పేరుతో అన్యమత ప్రచారం నిర్వహించారని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారు



## క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...

### పెగడపల్లి వైద్యాధికారి డాక్టర్ నరేష్...

ప్రభాతవార్త, పెగడపల్లి

క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ విజేతలకు టీబి అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా



ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలపై వివరించారు. గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కోలుకున్న క్షయ విజేతలు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నరేష్, టీబీ అలర్ట్ ఇండియా జిల్లా బాధ్యులు దాసరి అనిల్ ,శ్రీనివాస్ ,ఎస్టిఎస్ మహేష్, సిహెచ్ఓ మహేందర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు జాల శ్రీకాంత్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై హోం మంత్రి అమిత్ షా చేసిన వాఖ్యలు బాధాకరం

ఎండపల్లి,ప్రభాతవార్త,

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను, అవమాన పరిచే విధంగా దేశ హోం మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు చాలా బాధాకరం అని,ఎండపల్లి మండలానికి , చెందిన,ధర్మపురి నియోజక వర్గం,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దూడ



భూమయ్య, బోయిని మదు అన్నారు, ఈ సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,ఖండించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిండు పార్లమెంట్ సభలో దేశ హోం మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు బడుగు బలహీన వర్గాల ప్రజలు బాధపడేలా ఉన్నాయని, అలాంటి మాటలు అంబేద్కర్ పై అవమాన పరిచే విధంగా మాట్లాడడం చాలా బాధాకరమని,ఇలాంటి మాటలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు,

## రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త.

టియుఎఫ్ఐడిసి నిధుల నుంచి రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ సంజయ్‌నగర్ రైల్వే ట్రాక్ పక్కన చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణం పనులకు కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గత 30 సంవత్సరాల నుంచి ఇక్కడ ప్రజలకు ఓపెన్ డ్రైనేజీ ఉండటం వల్ల రోడ్డు లేక చాలా ఇబ్బందులు పడి ఎంతో మంది డ్రైనేజీలో పడి గాయాల పాలవుతున్నారని, గత సంవత్సరం ఓపెన్ డ్రైనేజీని అండర్ గ్రౌండ్ డ్రేనేజీగా పనులు చేశామని, ప్రస్తుతం ఇక్కడ రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు. నిధులు మంజూరు చేసి సహకరించిన



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసారపు రాయపోషం, ఈర్ల ఓదెలు, అడ్డూరి దుర్గయ్య, ఇనుగుల రాజయ్య, తాండ్ర సారమ్మ, ఇందారపు దుర్గమ్మ, మంతెన నగేష్, కేసారపు శివాజీ, తాండ్ర సమ్మయ్య, రాజేశ్వరీ తదితరులున్నారు.

## ౯౦శాతం అణగారిన ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం కావాలి

- ప్రభుత్వం దిగివచ్చుడో... లేక మేము సచ్చుడో
- తెలంగాణలో 3 కోట్ల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు 5 ప్రధాన డిమాండ్లు అమలు చేయాలి
- ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కనకం గణేష్
- ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు డిమాండ్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త.

90శాతం అణగారిన ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం కావాలని ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కనకం గణేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆమరణ నిరాహార దీక్షలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 5 ప్రధాన డిమాండ్ల సాధనకై ఆమరణ దీక్షకు పూనుకున్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంరదంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో జిల్లా కన్వీనర్ కనకం గణేష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు, మాజీ మంత్రి మాతంగి నర్సయ్య మనవడు మాతంగి



రేవంత్‌లు ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలతో ఆమరణ నిరాహార దీక్షలో కూరు ్చకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాలకు కనీస వసతులు కూడా లేవని, వారికి ప్రభుత్వమే ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, కనీసం ఒక ఎకరం భూమి, ఇల్లు ప్రతి ఒక్కరికి అందేటట్లు చేయాలని, ఈ 5 ప్రధాన డిమాండ్లతో ధర్మ సమాజ్ పార్టీ ముందుకు వచ్చిందని, దానిలో భాగంగా గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అంశాలను ప్రభుత్వమే ప్రజలకు ఉచితంగా అందించాలని వినతి ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన లేని కారణంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ముందు కూడా నిరసన ధర్నాలో భాగంగా పెద్దపల్లిలో కూడా చేయడం జరిగిందని, అయినా ఎలాంటి స్పందన లేకపోవడంతో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం దిగివచ్చుడో... లేక మేము సచ్చుడో జరగాలని, ప్రాణ త్యాగానికైనా వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఏదుల్ల శంకరయ్య, కండె రవీందర్, క్యాదాసి రమేష్; శనిగరం కృష్ణ, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆషాడం ముఖేష్, పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు కుక్క అవినాష్, రామగుండం మండల నాయకులు మంతెన రమాకాంత్, అంతర్గాం మండల ఇన్‌ఛార్జి దబ్బెట సందీప్ మహారాజ్, జిల్లా నాయకులు రాజు, శనిగరం రాము తదితరులున్నారు.

## ఎఐఎస్ఎఫ్ నేతల ముందస్తు అరెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్ఎఫ్ తలపెట్ట అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తారని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రాముగండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, సహాయ కార్యదర్శి ఆవునూరి అరవింద్‌లను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు యంత్రాంగంచే అక్రమ అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని, కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 285 వాహనాలు సీజ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై వాహన యజమానులపై కేసులు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మైనర్ మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి 285 వాహనాలు సీజ్ చేసి,పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు శుక్రవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించారు. తరచు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన సుమారు 300 వాహనాలు సీజ్ చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి ఈ చాలాన్ల కింద జరిమాన విధిస్తూ వాహనాలు విడుదల చేయడం జరిగిందన్నారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని అన్నారు. తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారని. తెలిపారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు చేయడం జరిగిందినారు.మైనర్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు, వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని అన్నారు.మైనర్ డ్రైవింగ్ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులలో పఠనం, గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు కల్పించాలని, వారిలో పఠనం, గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాల ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కాఫీ విత్ ఉపాధ్యాయుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలను పెంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు... నిలదీస్తే అరెస్ట్

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
- నిరసన దీక్షలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు... నిలదీస్తే అరెస్ట్ చేస్తున్నారని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా... ఎన్ని అబద్ధాలు ప్రచారాలు చేసినా, ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద టిబిజికెఎస్ కార్యాలయం ఆవరణలో రిలే నిరాహార దీక్షను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఫార్ములా ఈ కార్ రేసింగ్‌తో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్‌కు మంచి ఇమేజ్‌ను కెటిఆర్ పెంచారని, కేవలం రాజకీయ కక్షతో కెటిఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, బిఆర్ఎస్‌ను, కెటిఆర్‌ను బదనాం చేయాలన్న లక్ష్యంతో కక్ష సాధింపులకు రేవంత్ సర్కారు దిగుతుందని అన్నారు. హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ సర్కారు ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అన్నారు. వెంటనే కెటిఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న



రోజుల్లో రేవంత్ సర్కారుకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దీక్షలో నాయకులు మూల విజయారెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, కార్పొరేటర్లు గాదం విజయ, బాదె అంజలి, జనగామ కవిత సరోజిని, నారాయణ దాసు మారుతి, అచ్చ వేణు, బొడ్డు వేణు, జిట్టవేన ప్రశాంత్, సట్టు శ్రీనివాస , తోకల రమేష్, నూతి తిరుపతి, సింహాచలం రత్నాకర్, చెలకలపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్, కృష్ణ స్వామి, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ తదితరులున్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సందర్శించి , పాఠశాల ప్రాంగణం లో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేస్తూ, గుంతలు, పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు.మున్సి పాలిటి సిబ్బంది పాఠశాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అలాగే విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్ డిపిఒ రఘువరన్ , తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ,మున్సి పల్ కమిషనర్ మోహన్,ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి, ఆర్ ఐ ఉమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పని తీరు మెరుగు పరచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- స్వశక్తి మహిళా సంఘాలపై రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పని తీరు మెరుగు పరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాలపై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు 478 కోట్ల రుణాలు మంజూరు చేయడం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 3898 సంఘాలకు 322 కోట్ల 68లక్షలు మంజూరు చేయడం జరిగిందని, నిర్దేశిత లక్ష్యంతో 67.51శాతం రుణాలు మంజూరు చేశామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యంలో పెండింగ్ బ్యాంక్ లింకేజీ రుణాలను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మహిళా సంఘాలలో నూతనంగా మహిళలను జాయిన్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. స్త్రీ నిధి రుణాల రికవరీపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ, సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, అడిషనల్ డిఆర్డిఓ రవి కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# నర్సరీ వైకుంఠధామం డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండల కేంద్రంలోని నర్సరీని, వైకుంఠధామం, కంపోస్ట్ డంపింగ్ యార్డులను కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ నర్సరీ లో పిచ్చి మొక్కలను తొలగించాలని, రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలని సూచించారు. శతాబ్ది సంపద వనాలను చెట్లను, వైకుంఠధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం ఇబ్బంది లేకుండా చూడాలని, మూత్రశాలను శుభ్రపరచాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, డంపింగ్ యార్డ్ చుట్టూ తిరుగుతూ చెత్త వ్యర్థాలను పడేయకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వసంత, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

# వ్రాత పరీక్ష లేకుండా రెండవ ఎఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలి

- మోకాళ్లపై కూర్చొని రెండవ ఎఎన్ఎంల నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గత 17 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్న రెండవ ఎఎన్ఎంలను ప్రభుత్వం గుర్తించి వ్రాత పరీక్ష లేకుండా రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన రెండో ఎఎన్ఎంలు, ఈసీ ఎఎన్ఎంలు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29న జరుగనున్న రాత పరీక్షను సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రద్దు చేసి, రెండవ ఎఎన్ఎంలను రెగ్యూలర్ చేసిన తరువాత మిగతా పోస్టులకు రాత పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా లేకపోతే జెఎసి ఎఎన్ఎంల సంఘం ఆధ్వ ర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు స్వైలాబ్ రాణి, సరోజ, శారద, అరుంధతి, రమాదేవి, రాజేశ్వరీ, సరస్వతి, నిర్మల, భూలక్ష్మి, దీప, జిల్లాలోని అన్ని సబ్ సెంటర్లకు చెందిన రెండవ ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

